తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

ద్వితీయ సంవత్సరం

# రాజనీతి శాస్త్రం

## (CIVICS)







### రాజ్యాంగ ప్రవేశిక

భారత ప్రజలమైన మేము, భారత దేశాన్ని
**సర్వ సత్తాక, సామ్యవాద**, **లౌకిక, ప్రజాస్వామ్య**, **గణతంత్ర**
రాజ్యంగా ప్రకటిస్తున్నాం.

భారత ప్రజలందరికీ
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయాన్ని**,
ఆలోచన, భావ ప్రకటన, నమ్మకం, విశ్వాసం, ఆరాధనలో **స్వేచ్ఛను**,
హోదా, అవకాశాల్లో **సమానత్వాన్ని** కల్పించి,
ప్రజలందరిలో సమైక్యతను, అఖండతా భావాన్ని, సోదర భావాన్ని,
వ్యక్తి గౌరవాన్ని పెంపొందిస్తామని,

రాజ్యాంగ పరిషత్ ద్వారా
**ఈ 26 నవంబర్ 1949 న**
మాకు మేము
ఈ రాజ్యాంగాన్ని రూపొందించుకొని సమర్పించుకుంటున్నాం.

## ప్రాథమిక అభ్యసన దీపిక

## (Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి
ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం

# రాజనీతిశాస్త్రం (పౌరశాస్త్రం)

## ద్వితీయ సంవత్సరం

(తెలుగు మీడియం)

## ప్రాథమిక అభ్యసన దీపిక
## (BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం
**2021-2022**

## Coordinating Committee


**Sri Syed Omer Jaleel,** IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education


## Educational Research and Training Wing


**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor


## Learning Material Contributors


**Chandraiah Chilakapati**
JL in Political Science, Govt. Jr. College,
Yacharam, R.R. Dist.

**M. Vijaya Lakshmi**
JL in Political Science, Govt. Jr. College,
B.H.E.L, R.R. Dist.

**K. Venkanna**
JL in Political Science, Govt. Jr. College,
Rayadurgam, R. R. Dist.

**Dr. G. Prabhakar Reddy**
JL in Political Science, KVR Jr. College,
Vanasthalipuram, R. R. Dist.

**D. Kavitha**
JL in Political Science, Govt. Jr. College, Qutubullahpur
Medchal-Malkajigir Dist.

# ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

**కమీషనర్ & సెక్రెటరీ**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

# CONTENTS


| | | | |
|---|---|---|---|
| అధ్యాయం | - 1 | **భారత రాజ్యాంగం - చారిత్రక నేపథ్యం** | **1-5** |
| అధ్యాయం | - 2 | **ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు** | **6-9** |
| అధ్యాయం | - 3 | **కేంద్ర ప్రభుత్వం** | **10-15** |
| అధ్యాయం | - 4 | **రాష్ట్ర ప్రభుత్వం** | **16-20** |
| అధ్యాయం | - 5 | **కేంద్ర - రాష్ట్ర సంబంధాలు** | **21-22** |
| అధ్యాయం | - 6 | **స్థానిక ప్రభుత్వాలు** | **23-26** |
| అధ్యాయం | - 7 | **భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ** | **27-28** |
| అధ్యాయం | - 8 | **భారత రాజకీయాల్లో సమకాలీన అంశాలు** | **29** |
| అధ్యాయం | - 9 | **తెలంగాణ రాష్ట్ర అవతరణ** | **30-34** |
| అధ్యాయం | - 10 | **స్మార్ట్ గవర్నెన్స్** | **35-36** |
| అధ్యాయం | - 11 | **భారతదేశం - ప్రపంచ దేశాలు** | **37-39** |

అధ్యాయం **1**

# భారత రాజ్యాంగం - చారిత్రక నేపథ్యం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. భారత జాతోయోద్యమంలో "మితవాదులు"**

జ. మితవాద దశను (1885-1905) ఉదారవాద దశగా అభివర్ణించవచ్చు. దాదాభాయినౌరోజి, గోపాలకృష్ణగోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ తదితర నాయుకులు ప్రముఖులు మితవాదులు బ్రిటిష్‌వారి ఉదరవాద విధానాల పట్ల పుర్తి విశ్వాసం గలవారు. మితవాదులు తమ డిమాండ్‌లను తెలపడంలో శాంతియుత, రాజ్యాంగబద్ధ పద్ధతులను ఉపయోగించారు.

**2. అతివాదులు అనుసరించిన పద్ధతులు**

జ. అతివాదులు అనుసరించిన పద్ధతులు :-

1. విదేశీ వస్తువులను బహిష్కరించడం
2. ప్రభుత్వ పదవులను, గౌరవ బిరుదులను వదిలివేయడం
3. బ్రిటిష్ వారికి సహాయాన్ని నిరాకరించడం
4. విద్యావ్యాప్తిని ప్రోత్సహించడం

**3. సైమన్ కమీషన్ గురించి వ్రాయండి.**

జ. **సైమన్ కమీషన్ :** బ్రిటిష్‌వారు, భారతదేశంలో, 1919 - భారత ప్రభుత్వ చట్టం అమలు తీరును సమీక్షించి, సూచనలు చేయడానికి ఒక శాసనబద్ధ కమీషన్‌ను, 7ఆంగ్లేయిలతో, సర్‌జాన్ సైమన్ ఛైర్మన్‌గా నియమించింది. ఇందులో భారతీయులేని కారణంగా, జాతీయ కాంగ్రెస్ సైమన్ కమీషన్‌ను "సైమన్ గోబ్యాక్" నినాదంతో బహిష్కరించింది.

**8. శాసనోల్లంఘున ఉద్యమం**

జ. **శాసనోల్లంఘున ఉద్యమం :** మహాత్మగాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ ఈ ఉద్యమాన్ని మార్చి 12, 1930న ఆరంభించింది. గాంధీ ఉప్పు చట్టాలను ఉల్లఘించడం ద్వారా శాసనోల్లంఘునను చేయాలని నిర్ణయించి, 78 మంది గట్టి మద్దతుదారులతో సబర్మతి ఆశ్రమం నుంచి దండి అనే గ్రామానికి చేరుకుని ఉప్పు చట్టాలను ఉల్లంఘించాడు. అందుకే ఈ ఉద్యమానికి ఉప్పు సత్యగ్రహం అని కూడా అంటారు.

**9. రాజ్యాంగ మూసాయిదా కమిటీ**

జ. **రాజ్యాంగ మూసాయిదా కమిటీ :** భారత రాజ్యాంగ పరిషత్ డా॥బి.ఆర్. అంబేద్కర్‌గారు ఛైర్మన్‌గా ముసాయిదా రాజ్యాంగ రచన కమిటీని ఏర్పరచింది. దీనిలో అల్లాడి కృష్ణస్వామి, ఎన్.గోపాల్‌స్వామి అయ్యంగార్, సయ్యద్ సాదుల్లా, కె.యం.మున్షీ, బి.ఎల్. మిత్తర్, డి.పి. ఖైతాన్‌లు సభ్యులుగా ఉన్నారు. బెనగల్ నరసింహారావు, రాజ్యాంగ రచన కమిటీకి సలహాదారుగా ఉన్నారు.

**10. భారత రాజ్యాంగ ప్రవేశిక**

జ. **భారత రాజ్యాంగ ప్రవేశిక :** భారత రాజ్యాంగ ప్రవేశిక, రాజ్యాంగ ఆశయాలు - ఆకాంక్షాలను, ఉద్దేశాలను ప్రతిబింబిస్తుంది. జవహర్‌లాల్‌నెహ్రూ రాజ్యాంగ ప్రవేశికను ఒక నిర్ధిష్టమైన ప్రకటనగా, నిశ్చయ తీర్మానంగా విశ్వాస వాగ్ధానంగా, అవగాహనగా అభివర్ణించాడు. ఈ ప్రవేశికను లక్ష్యాల తీర్మానం ఆధారంగా రూపొందించారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. భారత జాతీయోద్యమ ఆవిర్భావానికి ఏవేని నాలుగు కారణాలను తెలపండి.**

జ. **భారత జాతీయోద్యమ ఆవిర్భావ కారణాలు :-**

1. బ్రిటిష్ వలస పాలన
2. సాంఘిక-సాంస్కృతిక పునరుజ్జీవం
3. మహతిరుగుబాటు
4. ఆంగ్లవిద్య
5. ఆర్థిక దోపిడి
6. కరువు కాటకాలు, పేదరికం
7. వార్తపత్రికలు
8. పాశవికపాలన
9. జాతివిచక్షణ
10. భారత జాతీయ కాంగ్రెస్ అవతరణ

**1. బ్రిటిష్ వలసవాద పాలన :-** భారతదేశంలో బ్రిటిష్ పాలనకు అనుకూల ప్రతికూల ప్రభావాలు రెండూ ఉన్నాయి. బ్రిటిష్ పాలనలో భారతదేశంలో గట్టి పరిపాలన నిర్మాణాన్ని వివిధ శాఖల రూపంలో ప్రవేశపెట్టింది. బ్రిటిష్‌వారు పరిపాలన అవసరాల కోసం ఇండియన్ సివిల్ సర్వీసు (ICS) పోస్ట్-టెలిగ్రాఫ్, రైల్వేలు, జాతీయ రహదారులు వంటి మౌళిక వసతులు ఏర్పరచారు. ఈ తరహా అనుకూల చర్యలు చేపట్టినప్పటికీ, బ్రిటిష్‌వారు భారతదేశ ఆర్థిక వనరులను దోపిడి చేసారు ఈ విధమైన భారత వ్యతిరేఖ ధోరణులు బ్రిటిష్‌వారి పట్ల తీవ్ర అసంతృప్తి దారితీసింది. ప్రజలు జాతీయోద్యమాన్ని చేపట్టాడానికి ప్రేరణనిచ్చాయి.

**2. ఆంగ్లవిద్య :-** భారతదేశంలో బ్రిటిష్‌వారు ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారు. దీనివల్ల సహేతుక-శాస్త్రీయ భావనలు ప్రజాభిప్రాయాలును తీర్చిదిద్దాయి. ఆంగ్లవిద్య భారతీయులకు కీలక రాజకీయ ఆదార్శాలైన స్వేచ్ఛ, సమానత్వం,

న్యాయం, ప్రజాస్వామ్యం తదితర విలువలపై అవగాహన కల్పించాయి. అయితే బ్రిటిష్‌వారు ఈ ఆదార్శాలను, విలువలను ఇక్కడ గౌరవించలేదు. ఈవిధమైన ద్వంద్వ ప్రమాణాలు భారతీయులకు ఆగ్రహం తెప్పించి జాతీయోద్యమంలో ప్రవేశించేటట్లు చేసాయి.

3. **వార్తాపత్రికలు :-** బ్రిటిష్ పాలన కాలంలో ఎన్నో వార్తా పత్రికలు, దిన పత్రికలు, భారతీయులలో జాతీయోద్యమ భావాలను ప్రేరేపించాయి. అమృతబజార్ పత్రిక, పాట్రియాట్, దిహిందూ, నవజీవన్, ఆంధ్రపత్రిక మొదలైనవి ప్రజలలో దేశభక్తిని, జాతీయభావాలు పెంచి ప్రజలను జాతీయోద్యమంలో ప్రవేశించేటట్లు చేసాయి.

4. **భారత జాతీయ కాంగ్రెస్ అవతరణ :-** జాతీయోద్యమ చరిత్రలో 1885లో భారత జాతీయ కాంగ్రెస్ అవతరణ ఒక మైలు రాయి. జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించిన తొలిరోజుల్లో బ్రిటిష్‌వారి పట్ల మెతక వైఖరి అవలంభించింది. ఆ తరువాత కాలంలో భారత స్వాతంత్ర్యం కోసం జాతీయవాద భావాలను విస్తరించి జాతీయోద్యమానికి నాయకత్వం వహించి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో జాతీయ కాంగ్రెస్ పాత్ర చాలా గొప్పది.

**2. భారత ప్రభుత్వ చట్టం, 1919లోని ప్రధాన అంశాలు ఏవి?**

జ. భారత ప్రభుత్వ చట్టం, 1919లో అనేక రాజ్యాంగ సంస్కరణలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి.

1. భారతీయ వ్యవహారాల కార్యాదర్శి కార్యనిర్వాహక కౌన్సిల్ సభ్యుల సంఖ్య 8 నుంచి 12వరకు పెంచారు. అలాగే గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక కౌన్సిల్‌లో భారతీయుల సంఖ్యను 1 నుంచి 3కు పెంచారు.
2. కేంద్ర శాసన నిర్మాణ శాఖలో ద్విసభాపద్ధతిని ప్రవేశపెట్టారు.
3. ప్రావిన్సుల స్థాయిలో ద్వంద్వ ప్రభుత్వ పాలను ఏర్పరచారు.
4. సిక్కులు, ఆంగ్లో-ఇండియన్లు, క్రైస్తవులు, ఇతర యూరోపియన్‌లకు ప్రత్యేక ప్రాతినిధ్య నియోజక వర్గాలను ఏర్పరచారు.
5. పరోక్ష ఎన్నికల స్థానంలో ప్రత్యక్ష ఎన్నికల పద్ధతి ప్రవేశపెట్టారు. అయితే ఓటుహక్కు ఆస్తిపరులకు, విద్యావంతులకు మాత్రమే పరిమితం చేసారు.

**3. భారత స్వాతమత్ర్య చట్టం, 1947 ముఖ్యాంశాలను పేర్కొనండి.**

జ. 1947 భారత స్వాతమత్ర్య చట్టంలోని ప్రధాన నిబంధనలు :-

1. భారతదేశం, పాకిస్తాన్ రెండూ ప్రత్యేక స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడతాయి.
2. భారతదేశానికి, పాకిస్తాన్‌లు వేరు,వేరుగా రాజ్యాంగ పరిషత్‌లు ఏర్పడతాయి.
3. బ్రిటిష్ పాలిత ప్రాంతాలపై, సంస్థానాధిశుల రాజ్యాలపై బ్రిటిష్ సార్వాభౌమాధికారం రద్దు అవుతుంది.
4. స్వదేశీ సంస్థానాలకు, భారతదేశం, పాకిస్తాన్ ఈరెండూ రాజ్యాలలో విలీనం కావడానికి, స్వతంత్రంగా ఉండడానికి స్వేచ్ఛ ఉంటుంది.
5. ఈరెండు రాజ్యాల ప్రదేశాలను నిర్వచించడం జరిగింది. అయితే కొన్ని ప్రాంతాలను కలుపుకోవడానికి లేదా వదులుకోవడానికి ఈ రాజ్యాలకే అధికారం ఉంది.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలు వివరించండి.**

జ. **భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలు :-**

1. **అతిపెద్ద లిఖిత, వివరణాత్మక రాజ్యాంగం :-** భారత రాజ్యాంగం ఒక అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ రూపకల్పన చేసి, చర్చించి, మౌళిక చట్టంగా తయారు చేసింది. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగం ప్రారంభంలో 395 అధికరణాలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్ళతో కూడుకొని ఉన్నది.

2. **సార్వభౌమాధికారం సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం :-** భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించడంలో భారతదేశం ఒక సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా మారింది. భారతదేశం పుర్తిగా సాధికారతతో స్వేచ్ఛ-స్వాతంత్ర్యాలలో నిర్ణయాలు తీసుకొనే సార్వభౌమాధికారాన్ని పొందింది. రాజ్యాంగ ప్రవేశికలో సామ్యవాద, లౌకిక అనే పదాలు 1976లో (42 రాజ్యాంగ సవరణ) పొందుపరిచారు.

3. **విశిష్ట ఆశయాలు - లక్ష్యాలు :-** భారత రాజ్యాంగం ఎన్నో విశిష్ట ఆశయాలు - లక్ష్యాలను కలిగి ఉంది. భారత రాజ్యాంగం తన పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అన్ని విషయాలలో అమదిస్తుంది. అలాగే పౌరులమదరికీ ఆలోచన స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, నమ్మకం, విశ్వాసం, ఆరాధన విషయాల్లో స్వేచ్ఛలకు హామి ఇస్తుంది.

4. **దృఢ - అదృఢల మేలు కలయిక :-** భారత రాజ్యాంగాన్ని సవరించడానికి దృఢ-అదృఢ పద్ధతులున్నాయి. కేంద్ర పార్లమెంటు రాజ్యాంగంలోని కొన్ని భాగాలను సాధారణ మెజారిటీతో సవరించే అధికారాన్ని కలిగియుంటుంది. మరికొన్ని అంశాలను పార్లమెంటు మూడింట రెండువంతుల మెజారిటీతో సవరించవచ్చు.

5. **ఏకకేంద్ర - సమాఖ్య లక్షణాలు :-** భారత రాజ్యాంగం భారతదేశాన్ని రాష్ట్రాల సమ్మేళనంగా అభివర్ణిస్తుంది. భారతదేశాన్ని ఏకకేంద్ర స్ఫూర్తితో సమాఖ్య వ్యవస్థగా ఏర్పరచింది. అంటే సాధారణ పరిస్థితిల్లో సమాఖ్య విధానాన్ని, అత్యవసర పరిస్థితుల్లో ఏకకేంద్ర నిర్మాణాన్ని పేర్కొంటుంది. డా.బి.ఆర్. అంబేద్కర్ మరికొద్ది మంది ప్రముఖులు భారత రాజ్యాంగాన్ని సమాఖ్య నిర్మాణంతో బలమైన కేంద్ర వ్యవస్థ వైపు మొగ్గు చూపుతుంది. కె.సి. వేర్ భారతదేశాన్ని అర్థ సమాఖ్య (Quasi Federation) అని వ్యాఖ్యానించాడు.

6. **పార్లమెంటరీ తరహా ప్రభుత్వం :-** భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వంలో, వివిధ రాష్ట్రాల స్థాయిలో బ్రిటిష్ పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టింది. అయితే బ్రిటిష్ తరహా వారసత్వ రాజరికాన్ని స్వీకరించలేదు. దీనికి బదులుగా ఐర్లాండ్ తరహాలో ఎన్నికయ్యే అధ్యక్షుడు ఉండే వ్యవస్థను సూచించారు. అలాగే బ్రిటిష్ రాజకీయ వ్యవస్థమిగిలిన లక్షణాలైన రెండు రకాల కార్యనిర్వాహక నాయకత్వం వంటి లక్షణాలను స్వీకరించింది.

7. **స్వాతంత్ర న్యాయశాఖ :-** భారత రాజ్యాంగం భారతీయులకు ఒక స్వాతంత్ర, ఏకీకృత న్యాయశాఖను అందించింది. అందువల్ల భారత సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులు శాసన నిర్మాణశాఖకు, కార్యనిర్వాహక శాఖకు భయం, లేదా అనుకూలతలు లేకుండా స్వతంత్రంగా వ్యవహరించే అధికారాన్ని కలిగియున్నాయి.

**8. ప్రాథమిక హక్కులు :–** ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలోని మూడోవ భాగంలో 12 నుంచి 35వ, నిబంధన వరకు పొందుపరిచారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు ఏడు రకాల ప్రాథమిక హక్కులు ఉండేవి. ప్రస్తుతం ఇవి ఆరు ఉన్నాయి.

**9. ఆదేశక సూత్రాలు :–** భారత రాజ్యాంగంలో నాల్గోవ భాగంలో 36 నుంచి 51వ నిబంధన వరకు గలవి ఆదేశక సూత్రాలు. ఈ ఆదేశక సూత్రాలు భారతదేశాన్ని ఒక సంక్షేమ రాజ్యాంగా, గాంధేయవాద దేశంగా, ఉదారవాద రాజ్యాంగా రూపొందిస్తాయి. వీటిని ఐరిష్ రాజ్యాంగం నుంచి గ్రహించారు.

**10. ప్రాథమిక విధులు :–** భారత రాజ్యాంగ సంస్కరణలపై స్వర్ణసింగ్ కమిటీ చేసిన సిఫారసుల మేరుకు రాజ్యాంగంలో 4A భాగంలో 51A నిబంధనలో ప్రాథమిక విధులను పొందుపరిచారు. ప్రస్తుతం ఇవి 11 ఉన్నాయి.

**11. ఏకపౌరసత్వం :–** భారతదేశంలో జన్మించిన వారందరికీ లేదా నిర్దిష్ట కాలంపాటు భారతదేశంలో నివసిస్తున్న వారికి ఏకపౌరసత్వాన్ని అందిస్తుంది. భారతదేశ సమైక్యత, సమగ్రతలను రక్షించడానికి ఇది అవకాశం కల్పిస్తుంది.

పై వాటితో పాటు సార్వజనీన, వయోజన ఓటుహక్కు, ద్విసభాపద్ధతి, పంచాయతీరాజ్ – నగరపాలిక చట్టాలు, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక నిబంధనలు వంటి లక్షణాలు ఉన్నాయి.

*****

అధ్యాయం **2**

# ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. గాంధేయవాద సూత్రాలు**

జ. గాంధేయవాద సూత్రాలు భారతదేశంలో ఆదర్శ పరిపాలనను అందిస్తాయి.

1. గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేయాలి
2. గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలి.
3. బలహీన వర్గాల వారికి విద్య, ఆర్థిక సదుపాయాలను ఏర్పాటు చేయాలి.
4. మద్యం, మత్తు పదార్థాల నిషేదానికి ప్రభుత్వం కృషి చేయాలి.

**2. సామ్యవాద సూత్రాలు**

జ. 1. ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం చేకూర్చడం
2. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం
3. నిరుద్యోగం, వృద్ధాప్యం, అనారోగ్యం ఉన్న వారికి సహాయం అందించడం.
4. కార్మికులకు కనీస వేతనం అందించడం

**3. ఏవైనా నాలుగు ప్రాథమిక విధులు.**

జ. 1. రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించడం
2. స్వాతంత్ర్య పోరాట సమయంలోని గొప్ప ఆశయాలను గౌరవించడం
3. భారతదేశ సమైక్యతను, సర్వాభౌమాధికారాన్ని పరిరక్షించడం
4. దేశాన్ని రక్షించడం, అవసరమైనప్పుడు జాతీయ సేవలో పాల్గొనాలి.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులను వివరించండి.**

జ. ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలో 3వ భాగంలో పొందుపరచబడ్డాయి. ఇవి 12వ అధికరణ నుండి 35వ అధికరణ వరకు వ్రాయబడ్డాయి. ప్రస్తుతం ఇవి 6 ఉన్నాయి.

**ప్రాథమిక హక్కుల వర్గీకరణ**

1. సమానత్వపు హక్కు – (అధికరణ 14 నుండి 18 వరకు)
2. స్వాతంత్ర్యపు హక్కు – (అధికరణ 19 నుండి 22 వరకు)
3. పీడనాన్ని నిరోధించే హక్కు – (అధికరణ 23 నుండి 24 వరకు)
4. మతస్వాతంత్ర్యపు హక్కు – (అధికరణ 25 నుండి 28 వరకు)
5. సాంస్కృతిక విద్యావిషయక హక్కు – (అధికరణ 29 నుండి 30 వరకు)
6. రాజ్యాంగ పరిహార హక్కు – (అధికరణ 32)

**1. సమానత్వపు హక్కు (అధికరణ 14 నుండి 18 వరకు)**

14 వ అధికరణ ప్రకారం – చట్టంముందు అందరూ సమానులే.

15 వ అధికరణ ప్రకారం – ప్రభుత్వం పౌరుల మధ్య కుల, మత, లింగ, జాతి భేదాలు చూపరాదు.

16 వ అధికరణ ప్రకారం – ప్రభుత్వ ఉద్యోగాల్లో పౌరులందరికీ సమాన అవకాశాలి కల్పించాలి.

17 వ అధికరణ ప్రకారం – అంటరానితనం నేరం.

18 వ అధికరణ ప్రకారం – సైనిక, విద్యా విషయాల్లో తప్ప ప్రభుత్వం ఏ ఇతర బిరుదులు ఇవ్వరాదు.

**2. స్వాతంత్ర్యపు హక్కు (అధికరణ 19 నుండి 22 వరకు)**

19వ అధికరణ ప్రకారం – పౌరులు ఈ క్రింది హక్కులను కలిగివుంటారు.

1. భావప్రకటన, వాక్ స్వాతంత్ర్యపు హక్కు
2. ఆయుధాలు లేకుండా సభలు, సమావేశాలు జరుపుకునే స్వేచ్ఛ.
3. సంస్థలు, సంఘాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ.
4. భారత భూభాగమంతా స్వేచ్ఛగా సంచరించవచ్చు.
5. భారతదేశంలో ఎక్కడైనా నివసించే స్వేచ్ఛ.
6. ఏదైనా వృత్తి, వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ.

20వ అధికరణ ప్రకారం – చట్టాన్ని అతిక్రమిస్తే తప్ప ఏ పౌరుణ్ణి శిక్షించరాదు. అమలులో ఉన్న శిక్ష కంటే ఎక్కువ శిక్షకు గురిచేయరాదు.

21వ అధికరణ ప్రకారం – జీవించే హక్కు కలదు. వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించరాదు. ప్రాణారక్షణ హక్కు ఉంటుంది.

21ఎ అధికరణ ప్రకారం - 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రభుత్వాలు కల్పించాలి.

22వ అధికరణ ప్రకారం - కారణం తెలపకుండా ఎవరినీ అరెస్టు చేయరాదు. అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటలలోపు కోర్టులో ప్రవేశపెట్టాలి.

**3. పీడనాన్ని నిరోధించే హక్కు (అధికరణ 23, 24)**

23వ అధికరణ ప్రకారం - వ్యక్తుల కొనుగోలు, అమ్మకం, వెట్టిచాకిరి నిషేధించబడింది.

24వ అధికరణ ప్రకారం - 14 సంవత్సరాలలోపు పిల్లలను ప్రమాదకరమైన గనులు, కర్మాగారాలలో పనిచేయించరాదు.

**4. మతస్వాతమత్ర్యపు హక్కు (అధికరణ 25 నుండి 28 వరకు)**

25వ అధికరణ ప్రకారం - వ్యక్తులు తమకు ఇష్టమైన మతాన్ని స్వీకరించవచ్చు.

26వ అధికరణ ప్రకారం - మత సంస్థలు, స్థాపించుకోవచ్చు.

27వ అధికరణ ప్రకారం - మత సంబంధమయిన పన్నులు విధించరాదు.

28వ అధికరణ ప్రకారం - ప్రభుత్వ విద్యాసంస్థల్లో మతపరమైన బోధన నిషేదం.

**5. సాంస్కృతిక, విద్యావిషయక హక్కు (అధికరణ 29, 30)**

29వ అధికరణ ప్రకారం - ప్రతి వ్యక్తికి తమ సంస్కృతిని భాషను రక్షించుకునే హక్కు ఉంది.

30వ అధికరణ ప్రకారం - మత, భాషాపరంగా అల్పసంఖ్యాకులు ఇష్టమైన విద్యాసంస్థలను స్థాపించుకోవచ్చు.

**6. రాజ్యాంగ పరిహార హక్కు (అధికరణ 32)**

32వ అధికరణ ప్రకారం - ప్రాథమిక హక్కుల అమలుకు కొరకు సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు. ప్రాథమిక హక్కులన్నింటికి ఈ హక్కు "ఆత్మవంటిది".

**2. ప్రాథమిక హక్కులకు, ఆదేశ సూత్రాలకు మధ్య బేధాలను తెలపండి.**

జ.

| ప్రాథమిక హక్కులు | ఆదేశ సూత్రాలు |
|---|---|
| 1. ప్రాథమిక హక్కులు ప్రతికూల స్వభావాన్ని కలిగి ఉంటాయి. | 1. ఇవి స్వభావరీత్యా అనుకూలమైనవి. |
| 2. ప్రాథమిక హక్కులను న్యాయస్థానం ద్వారా పొందవచ్చు. | 2. ఇవి న్యాయస్థానం ద్వారా పొందలేనివి. |
| 3. ప్రాథమిక హక్కులు పౌరుల వ్యక్తిగత జీవితం, స్వేచ్ఛ, రక్షణకు సంబంధించినవి. | 3. ఆదేశ సూత్రాలు దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి సంబంధించినవి. |
| 4. ప్రాథమిక హక్కులకు, ఆదేశసూత్రాలకు మధ్య సంఘర్షణ వచ్చినప్పుడు ప్రాథమిక హక్కులే ఆదేశసూత్రాలను అధిగమిస్తాయి. | 4. ప్రాథమిక హక్కులను ఆదేశసూత్రాలు అధిగమించలేవు. |

| | |
|---|---|
| 5. ఇవి రాజ్యాంగంలో 3వ భాగంలో చేర్చబడ్డాయి. | 5. ఇవి రాజ్యాంగంలో 4వ భాగంలో చేర్చబడ్డాయి. |
| 6. వీటిని అమలు చేయడానికి ప్రత్యేక చట్టాలను చేయాల్సిన అవసరం లేదు. | 6. వీటిని అమలు చేయడానికి ప్రత్యేక చట్టం అవసరం. |
| 7. ప్రభుత్వంలో ఎవరున్న ప్రాథమిక హక్కులు అమలు చేయబడతాయి. | 7. ప్రభుత్వాలు తమ వెసలుబాటును పట్టి వీటిని అమలు చేస్తారు. |
| 8. ఇవి ప్రభుత్వం యొక్క రాజకీయ ప్రజాస్వామ్య స్వభావాన్ని | 8. ఇవి రాజ్య ఆదర్శాలను, ప్రభుత్వ లక్ష్యాలను వివరిస్తాయి. |
| 9. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా వీటిని అమలు చేయాలి. | 9. ప్రభుత్వం తన వెసులుబాటు, ఆర్థిక వనరుల లభ్యత మేరకు అమలుపరుస్తుంది. |
| 10. ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్య స్వభావాన్ని సూచిస్తాయి. | 10. ఆదేశక సూత్రాలు ప్రభుత్వ ఆదర్శాలను, గమ్యాలను వివరిస్తాయి. |

అధ్యాయం **3**

# కేంద్ర ప్రభుత్వం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఎన్నికల గణం అంటే ఏమిటి?**

జ. భారత రాష్ట్రపతి ఎన్నుకునే వ్యవస్థ ఎన్నికల గణం. దీనిలో పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికైన సభ్యులు, వివిధ రాష్ట్రాల విధాన సభకు ఎన్నికైన సభ్యులు, మరియు కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూకాశ్మీర్ విధాన సభలకు ఎన్నికైన సభ్యులు దీనిలో సభ్యులుగా ఉంటారు.

**2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి.**

జ. కేంద్ర మంత్రిమండలిలో మూడు విధాలైన మంత్రులు ఉంటారు. అంటే కేబినెట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు స్టేట్ మంత్రులు.

**3. జాతీయ అత్యవసర పరిస్థితి**

జ. రాష్ట్రపతి దేశానికి గానీ లేదా ఏదైనా భారత భూభాగానికి గానీ యుద్ధం లేదా బాహ్య దాడులు, సైనిక తిరుగుబాటు వల్ల ముప్పు పొంచి ఉందని భావించినట్లయితే, కేంద్ర మంత్రిమండలి లిఖిత సలహా మేరకు జాతీయ అత్యవసర పరిస్థితులను విధించవచ్చు.

**4. రాజ్యసభ నిర్మాణం**

జ. రాజ్యాంగ అధికరణ 80, రాజ్యసభ మొత్తం సభ్యుల సంఖ్య అత్యధికంగా 250 మంది అని తెలియజేస్తుంది. వీరిలో 12 మంది సభ్యులు రాష్ట్రపతి ద్వారా నామినేట్ అవుతారు. మిగతా 238 మంది సభ్యులు వివిధ రాష్ట్రాలకు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రస్తుతం రాజ్యసభ మొత్తం సభ్యుల సంఖ్య 245.

**5. లోక్‌సభ నిర్మాణం**

జ. భారత పార్లమెంట్‌లో లోక్‌సభని దిగువసభ, ప్రజల సభ అని కూడా అంటారు. దీనిలో అత్యధికంగా 552 సభ్యులు ఉండవచ్చు. వీరిలో 533 మంది రాష్ట్రాలకు, 19 మంది సభ్యులు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారు. ప్రస్తుతం 524 మంది సభ్యులు ఉన్నారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానము తెలిపి, విధులను వివరించండి.**

జ. భారత ఉపరాష్ట్రపతి నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక ఓటు బదిలీ ద్వారా, రహస్య ఓటింగ్ విధానంలో భారత పార్లమెంటు ఉభయసభలకు ఎన్నుకోబడిన మరియు నామినేట్ చేయబడిన సభ్యులతో కూడిన ఎన్నికల గణం ఎన్నుకొంటుంది.

**అధికారాలు-విధులు**

1. **రాజ్యసభ ఛైర్మన్ :** భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరిస్తాడు. ఇతడు రాజ్యసభ సమావేశాల్లో ప్రసంగిస్తాడు. సభ యొక్క వ్యవహారాలను నిర్వహిస్తాడు. ఏదైనా బిల్లు పట్ల ఓట్లు సమానంగా వచ్చినట్లు అయితే, నిర్ణాయకపు ఓటు వినియోగిస్తాడు.
2. **తాత్కాలిక రాష్ట్రపతి :** రాష్ట్రపతిని తొలగించినా, రాజీనామా చేసినా లేదా మరణించిన గాని ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు. ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా 6 నెలలు మాత్రమే వ్యవహరించగలడు. ఈ సమయంలో ఇతడు భారత రాష్ట్రపతికి గల వేతనం, ఇతర సదుపాయాలను అందుకొంటాడు.

**2. స్పీకర్ యొక్క విధులను తెలపండి.**

జ. స్పీకర్ తన విధులను సక్రమంగా, హుందాగా, సమర్థవంతంగా నిర్వహించడానికి కావలసిన అధికారాలను రాజ్యాంగం, పార్లమెంటు ద్వారా విస్తృతమైన విధివిధానాల నిర్వహణ చట్టం, 1950 నుంచి పొందుతాడు.

**విధులు**

1. స్పీకర్ లోక్‌సభ సమావేశాల్లో ప్రసంగిస్తాడు.
2. సభ్యులను ప్రశ్నలు అడగడానికి అనుమతిస్తాడు. సభానియమాలకు అనుగుణంగా లేని ప్రశ్నలు తిరస్కరించే అధికారం స్పీకర్‌కు ఉంది.
3. వాయిదా తీర్మానాలు స్పీకర్ ఆమోదంతోనే ప్రవేశపెట్టబడతాయి. తీర్మానంపై వ్యాఖ్యానించడానికి సమయ పరిమితి నిర్ణయిస్తాడు.
4. ఒక తీర్మానం సభలో ప్రవేశయోగ్యమా కాదా అని నిర్ణయిస్తాడు.
5. పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశాలలో ప్రసంగిస్తాడు.
6. ఒక బిల్లుని ద్రవ్య బిల్లా, కాదా అని నిర్ణయిస్తాడు.

**3. సుప్రీంకోర్టు యొక్క న్యాయసమీక్ష అధికారాన్ని గురించి రాయండి.**

జ. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన చట్టాలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలచే తీసుకోబడిన పరిపాలనకు సంబంధించిన నిర్ణయాలను రాజ్యాంగపరంగా ఉన్నాయా లేదా అని నిర్ణయించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. ఒకవేళ ఈ చట్టం లేదా పరిపాలనా నిర్ణయం రాజ్యాంగపరమైనది కాదని నిరూపితమైతే సుప్రీంకోర్టు దాన్ని నిరర్థకమైనదిగా ప్రకటించవచ్చు. కేవలం రాజ్యాంగాన్ని రక్షించడం కోసం కాకుండా ప్రభుత్వంలోని అన్ని అంగాలు రాజ్యాంగం అధికార పరిధి కింద పనిచేస్తాయని హామీ ఇవ్వడానికి కూడా భారతదేశ న్యాయవ్యవస్థకు న్యాయసమీక్ష అధికారం కల్పించడంలోని ముఖ్య ఉద్దేశ్యం.

**4. రాష్ట్రపతి అత్యవసర అధికారాలను వివరించండి.**

జ. భారత రాష్ట్రపతి దేశ పరిపాలనకు సంబంధించిన సాధారణ అధికారాలతోపాటు కొన్ని అత్యవసర అధికారాలను కూడా కలిగియున్నారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేటప్పుడు రాష్ట్రపతి అత్యవసర అధికారాలను వినియోగిస్తారు. రాష్ట్రపతి 3 రకాలేన అత్యవసర అధికారాలను కలిగియున్నరు.

1. జాతీయ అత్యవసర పరిస్థితి
2. రాజ్యాంగ అత్యవసర పరిస్థితి
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి

1. **జాతీయ అత్యవసర పరిస్థితి (352 అధికరణ) :** విదేశాలతో యుద్ధం సంభవించినప్పుడు, విదేశీ దురాక్రమణ జరిగినప్పుడు అదేవిధంగా మనదేశంలో అంతర్గతంగా సాయుధ తిరుగుబాటు జరిగినప్పుడు కేంద్ర మంత్రిమండలి లిఖితపూర్వక సలహాను అనుసరించి రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని విధిస్తారు. రాష్ట్రపతి ప్రకటనను పార్లమెంట్ ఆమోదించాలి. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి. రాష్ట్రపతి ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేయవచ్చును.

2. **రాజ్యాంగ అత్యవసర పరిస్థితి (356 అధికరణ) (రాష్ట్రపతి పాలన) :** ఏదైనా రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం వైఫల్యం చెందినపుడు అనగా రాష్ట్రప్రభుత్వం వైఫల్యం చెందినపుడు ఆ రాష్ట్ర గవర్నర్ యొక్క నివేదికను ఆధారం చేసుకొని రాష్ట్రపతి కేంద్ర కేబినెట్‌ను సంప్రదించి ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించబడిన రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేస్తారు. గవర్నర్ ఆ రాష్ట్రపరిపాలన నిర్వహిస్తారు. రాష్ట్ర పరిపాలనకు అవసరమైన శాసనాలను కేంద్రమే చేస్తుంది.

3. **ఆర్థిక అత్యవసర పరిస్థితి (360 అధికరణం) :** దేశ ఆర్థిక సుస్థిరతకు భంగం కలిగినపుడు లేదా దేశ ఆర్థిక పరపతికి భంగం కలిగినపుడు కేంద్ర మంత్రిమండలి సలహాను అనుసరించి రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధిస్తారు. ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించిన కాలంలో ఉన్నత పదవుల్లోని వారి జీతభత్యాలలో కోత విధించడంతో పాటు కేంద్రం రాష్ట్రాలకు ఆర్థికపరమైన ఆదేశాలను జారీచేసే అధికారాన్ని కలిగివుంటుంది. రాష్ట్రాలు స్వంత ఆర్థిక నిధులపై ఆధారపడవలసి ఉంటుంది.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. భారత పార్లమెంటు అధికారాలు ఏమిటి? వివరించండి.**

జ. **పార్లమెంటు అధికారాలు, విధులు**

భారత పార్లమెంటు భారతదేశ పౌరుల కోరికలను, ఆశయాలను ప్రతిబింబించే ప్రధాన శాసన నిర్మాణ అంగం. భారత ప్రభుత్వానికి కావలసిన చట్టాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. భారత పార్లమెంటు క్రింది అధికారాలను కలిగివుంది.

1. **శాసన నిర్మాణాధికారం :** పార్లమెంటు కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితాల్లో గల అంశాలతోపాటు ఏ జాబితాలోని అంశాలైనా శాసనాలు రూపొందించే అధికారం (పార్లమెంటుకు) ఉంది. ఒక బిల్లు లోక్‌సభ, రాజ్యసభలు (రెండు సభలు) ఆమోదించిన తర్వాత మాత్రమే చట్టంగా మారుతుంది. రాష్ట్రపతి ఒక బిల్లుని పున:పరిశీలన

కోసం పార్లమెంటుకు పంపే అధికారం ఉంది. పార్లమెంటు తిరిగి చర్చ జరిపి దాన్ని మళ్ళీ ఆమోదిస్తే అప్పుడు రాష్ట్రపతి తప్పనిసరిగా సంతకం చేయవలసి ఉంటుంది.

2. **కార్యనిర్వాహక అధికారం (కార్యనిర్వాహక శాఖని నియంత్రించే అధికారం) :** కేంద్ర మంత్రిమండలి తన నిర్ణయాలు, విధానాలపట్ల నేరుగా లోక్‌సభకు బాధ్యత వహిస్తుంది. కొత్త తీర్మానాన్ని లేదా ఏదైనా ద్రవ్య బిల్లును ఆమోదించడానికి లోక్‌సభ నిరాకరించనట్లయితే అది మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానంగా భావించబడుతుంది. మంత్రిమండలి రాజీనామా చేయవలసి ఉంటుంది.

3. **ఆర్థికాధికారాలు :** పార్లమెంటు దేశం యొక్క జమాఖర్చులకు బాధ్యత వహిస్తుంది. పార్లమెంటు ఆమోదం లేనిదే పన్నులను విధించడంగానీ, పన్నులు వసూలుచేయడంగానీ, ఏదైనా ఖర్చు చేయడంగానీ జరగదు.

4. **రాజ్యాంగ సవరణాధికారం :** రాజ్యాంగ అధికరణ 368 ప్రకారం రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌లోని ప్రతి సభ సభ్యుల్లో 2/3 వంతు మెజారిటీ ద్వారా సవరించబడింది. కొన్ని నిబంధనలను సవరించడానికి రెండు సభల్లో 2/3వ వంతు మెజారిటీతో ఆమోదించబడ్డ తర్వాత దేశంలోని రాష్ట్ర శాసనసభల్లో కనీసం సగం శాసనసభల ఆమోదం అవసరం.

5. **ఎన్నికాధికారం :** భారత పార్లమెంట్ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను ఎన్నుకొంటుంది. లోక్‌సభలోని సభ్యులు తమ నుండి ఇద్దరు సభ్యులను స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకొంటారు. రాజ్యసభ సభ్యులు మాత్రం డిప్యూటీ ఛైర్మన్‌ని ఎన్నుకుంటారు.

6. **న్యాయసంబంధ అధికారాలు :** అవినీతి, అసమర్థత లాంటి అభియోగాల వంటి నిర్దిష్ట కారణాలున్నప్పుడు మహాభియోగ తీర్మానం ద్వారా రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతిని, సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులను తొలగించడానికి భారత పార్లమెంట్‌కు అధికారం కలదు. అంతేకాక ఎన్నికల ప్రధానాధికారిని, ఇతర ఎన్నికల అధికారులను, యుపిఎస్‌సి ఛైర్మన్‌ను, ఇతర సభ్యులను, కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్‌ని, కేంద్ర ప్రభుత్వంలోని ఇతర ఉన్నతాధికారులను తొలగించడంలో నిర్దిష్టమైన పాత్ర వహిస్తుంది.

7. **చర్చాపూర్వక విధులు :** భారత పౌరులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించే యోచించే ముఖ్యమైన చర్చావేదిక పార్లమెంట్. సమకాలీన జాతీయ, అంతర్జాతీయ అంశాలు, దేశ పౌరులను ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించడానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరుపుతుంది.

8. **ఇతర అధికారాలు :** భారత పార్లమెంటు కింది అంశాలకు సంబంధించిన బిల్లులపై చర్చలు జరుపుతుంది.

   భారత పార్లమెంటు (1) రాష్ట్రాల సరిహద్దులు (2) శాసన మండలుల ఏర్పాటు లేదా రద్దు (3) రాష్ట్రాల పేర్లలో మార్పు వంటి వాటికి సంబంధించిన బిల్లులను చర్చిస్తుంది. తొలిసారిగా ఎన్నికయ్యే సభ్యులు, సభా వ్యవహారాలను తెలుసుకొనే అధ్యయన కేంద్రంగా వ్యవహరిస్తుంది. సభ్యులు చిన్న చిన్న కమిటీలుగా విడిపోయి విస్తృతమైన మేలైన చర్చ జరిపేందుకు నిర్ణయాలు తీసుకొనేందుకు సహాయపడుతుంది.

**2. రాష్ట్రపతి యొక్క సాధారణ అధికారాలను గూర్చి తెలపండి.**

జ. భారత దేశాధిపతి రాష్ట్రపతి. భారత రాజ్యాంగాధిపతి మరియు దేశ ప్రథమ పౌరులైన భారత రాష్ట్రపతి ద్వారానే దేశ పరిపాలన మొత్తం నిర్వహింపబడుతుంది. పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని అనుసరించే మన దేశంలో

రాష్ట్రపతి యొక్క పాత్ర ముఖ్యమైనది. రాష్ట్రపతి యొక్క అధికారాలలో సాధారణ అధికారాలు దేశ పరిపాలనలో కీలకం.

**రాష్ట్రపతి సాధారణ అధికారాలు**

1. **కార్యనిర్వహణాధికారాలు :** దేశ పరిపాలనకు సంబంధించిన కార్యనిర్వహణ మొత్తం రాష్ట్రపతి ద్వారా నిర్వహింపబడుతుంది. మనదేశం పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని కలిగియున్నందున ప్రధానమంత్రి నేతృత్వంలో కేంద్ర మంత్రిమండలి, రాష్ట్రాల గవర్నర్లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, కేంద్ర ఎన్నికల కమీషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ మొదలైన వారిని నియామకంచేసి వారి యొక్క సహకారంతో రాష్ట్రపతి దేశపరిపాలన నిర్వహిస్తారు.
2. **శాసనాధికారాలు :** మనదేశ శాసనశాఖయైన పార్లమెంట్‌లో రాష్ట్రపతి భాగం ఎందుకనగా రాష్ట్రపతి ఆమోదంతోనే బిల్లులు శాసనాలుగా మారుతాయి. రాజ్యసభ, లోక్‌సభ సమావేశాలను ఏర్పాటు చేసేది, దీర్ఘకాలిక వాయిదా వేయునది, అదేవిధంగా లోక్‌సభను రద్దుచేసే అధికారం రాష్ట్రపతి కలిగియున్నారు. పార్లమెంట్ సమావేశాలు లేనప్పుడు రాష్ట్రపతి జారీచేసే ఆర్డినెన్స్‌లో తాత్కాలిక శాసనాలుగా పనిచేస్తాయి.
3. **ఆర్థికాంశాలు:** కేంద్ర ఆగంతుక నిధి (ఆపత్కాల నిధి) రాష్ట్రపతి ఆధీనంలో ఉంటుంది. కేంద్ర బడ్జెట్‌తో సహా అన్ని రకాలైన ఆర్థిక బిల్లులు రాష్ట్రపతి అనుమతితో మాత్రమే లోక్‌సభలో ప్రవేశపెట్టాలి. కేంద్ర ఫైనాన్స్ కమీషన్ మరియు కాగ్ తమ నివేదికలను రాష్ట్రపతికి సమర్పించగా రాష్ట్రపతి పార్లమెంట్ ముందుంచాలి.
4. **న్యాయాధికారాలు :** ఉన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియామకం చేస్తారు. అదేవిధంగా ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షలపై క్షమాభిక్షను ప్రసాదించడం, శిక్షలను మార్చడం, తగ్గించడం, శిక్షల అమలును వాయిదా వేసే న్యాయ అధికారం రాష్ట్రపతి కలిగియున్నారు.
5. **మిలటరీ అధికారాలు :** రాష్ట్రపతి సర్వసైన్యాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. త్రివిధ దళాల అధిపతులను నియామకం చేస్తారు. విదేశాలతో యుద్ధాన్ని ప్రకటించడం విరమించడం వంటి సైనిక అధికారాలను రాష్ట్రపతి కలిగియున్నారు.
6. **దౌత్యపరమైన అధికారాలు :** విదేశాలలో రాయబారులను మరియు దౌత్యవేత్తలను రాష్ట్రపతి నియామకం చేస్తారు. మనదేశ విదేశీ రాయబారులను మరియు దౌత్యవేత్తలను మనదేశంలోకి రాష్ట్రపతి అనుమతిస్తారు. విదేశాలతో కుదుర్చుకొనే ఒప్పందాలు, శాంతి సంధులు రాష్ట్రపతి పేరుమీద కుదుర్చుకొంటారు.
7. **ఇతర అధికారాలు :** జాతీయ మానవహక్కుల కమీషన్, కేంద్ర సమాచార హక్కు చట్ట కమీషన్, లోక్‌పాల్, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వంటి చట్టబద్ద కమీషన్‌లను రాష్ట్రపతి నియామకం చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి కమీషన్‌లను కూడా నియమిస్తారు.

**3. భారత ప్రధానమంత్రి అధికారాలను వర్ణించండి.**

జ. ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం యొక్క నిజమైన కార్యనిర్వాహక అధిపతి. రాజ్యాంగ అధికరణ 74 ప్రకారం ప్రధానమంత్రి ఛైర్మన్‌గా గల కేంద్ర మంత్రిమండలి రాష్ట్రపతికి తన విధులను నిర్వహించడంలో సలహాలను, సహకారాన్ని అందిస్తుంది. ప్రస్తుత ప్రధానమంత్రి 'నరేంద్రమోడీ'.

**భారత ప్రధానమంత్రి అధికారాలు, విధులు**

1. **కేంద్ర క్యాబినెట్ నాయకుడు :** కేంద్ర మంత్రిమండలి ప్రధానమంత్రి ఆదేశాలకనుగుణంగా విధులను నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రిమండలిలోని ఏ వ్యక్తినైనా తొలగించే లేదా ఏ వ్యక్తినైనా నియమించే అధికారం ప్రధానమంత్రికి ఉంది. ఇతడు మంత్రిమండలిలో మంత్రుల మధ్య శాఖలను మార్చగలడు. క్యాబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.

2. **పార్లమెంట్ నాయకుడు :** పార్లమెంట్‌లోని ప్రజల సభ అయిన లోక్‌సభ మెజారిటీ పార్టీ నాయకుడిగా, ప్రభుత్వం అధినేతగా ప్రధానమంత్రి పార్లమెంటు నాయకుడిగా పరిగణించబడతాడు. ఇతడ క్యాబినెట్ నిర్ణయాలను పార్లమెంట్‌కు తెలియపరుస్తాడు.

3. **ప్రధానమంత్రి – మెజారిటీ పార్టీ నాయకుడు :** ప్రధానమంత్రి ప్రజల సభ అయిన లోక్‌సభలోని మెజారిటీ పార్టీ నాయకుడు. ఇతడు తన పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను, పార్టీ మేనిఫెస్టోను నెరవేరుస్తాడు. ఇతను పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధి.

4. **రాష్ట్రపతి, మంత్రిమండలి మధ్య వారధి :** ప్రధానమంత్రి రాష్ట్రపతి, కేంద్ర మంత్రిమండలికి మధ్య వారధిలా వ్యవహరిస్తాడు. మంత్రిమండలి నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియజేయడం ఇతడి విధి. కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన విషయాలన్నింటినీ రాష్ట్రపతికి తెలియజేస్తాడు.

5. **కేంద్ర ప్రభుత్వ నాయకుడు :** రాష్ట్రపతి దేశాధపతిగా వ్యవహరించగా ప్రధానమంత్రి కేంద్రప్రభుత్వ అధిపతిగా పనిచేస్తారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాలైన నియామకాలలో ప్రధానమంత్రి కీలకపాత్ర పోషిస్తాడు. ప్రధానమంత్రి నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలి పరిపాలనా విధానాల రూపకల్పనలో ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణ వీరి ప్రధాన బాధ్యత.

6. **దేశానికి నాయకుడు :** ప్రధానమంత్రి దేశం నాయకుడిగా వ్యవహరిస్తాడు. పార్లమెంట్ నాయకుడిగా మరియు ప్రభుత్వ అధినేతగా పార్లమెంట్ లోపల, బయట ఇతడి వ్యాఖ్యలు, ప్రకటనలు దేశానికి ముఖ్యమైనవిగా ఉంటాయి. ఇతర దేశాలను సందర్శించినప్పుడు ప్రధానమంత్రి దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాడు.

7. **ఇతర అధికారాలు, విధులు :** ప్రధానమంత్రి కేవలం పై అధికార బాధ్యతలను మాత్రమే కాకుండా కొన్ని ఇతర అధికారాలను కూడా కలిగియుంటారు. నీతి ఆయోగ్, జాతీయ సమైక్యత మండలి మొదలైన వాటికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

*****

అధ్యాయం **4**

# రాష్ట్ర ప్రభుత్వం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రాష్ట్ర కార్యనిర్వాహకశాఖ**

జ. భారత రాజ్యాంగంలోని 153 అధికరణ నుండి 167 వరకు గల అధికరణలు రాష్ట్ర కార్యనిర్వాహకశాఖ గురించి పేర్కొంటున్నాయి.

రాష్ట్ర కార్యనిర్వాహకశాఖలో గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రిమండలి ఇంకా ఉన్నతస్థాయి అధికారులు ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన, అమలులో మంత్రి మండలి కీలకపాత్ర పోషిస్తుంది.

**2. శాసన సభ నిర్మాణం**

జ. ప్రతి రాష్ట్రానికి ఒక శాసన సభ ఉంటుంది. ఈ శాసన సభ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. శాసన సభ సభ్యుల సంఖ్య 60 నుండి 500 మధ్య ఉంటుంది. శాసన సభ సభ్యులను ఓటర్లు 5 సం. కాలపరిమితి కోసం ఎన్నుకుంటారు.

**3. హైకోర్టు నిర్మాణాన్ని తెలపండి.**

జ. హైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు ఉంటారు. రెండు సంవత్సరాలకు మించకుండా తాత్కాలిక న్యాయముర్తులను నియమించుకోవచ్చు. ఈ తాత్కాలిక న్యాయముర్తులు హైకోర్టులో అధిక పని భారాన్ని తగ్గించడానికి నియమించబడతారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రాష్ట్ర గవర్నర్ అధికారాలు, విధుల గురించి వ్రాయండి.**

జ. గవర్నర్ భారత రాష్ట్రపతి చేత నియమించబడతాడు. ఇతడు రాష్ట్ర కార్యనిర్వాహకశాఖ అధిపతి.

**గవర్నర్ అధికారాలు – విధులు**

1. కార్యనిర్వాహక అధికారాలు
2. శాసనాధికారాలు
3. ఆర్థికాధికారాలు
4. న్యాయాధికారాలు

**1. కార్యనిర్వాహక అధికారులు:-**

రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.

1. గవర్నర్ ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
2. ముఖ్యమంత్రి సలహామేరకు ఇతర మంత్రులను నియమిస్తాడు.
3. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్‌లను నియమిస్తాడు.
4. గవర్నర్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌ను, ఎన్నికల సంఘ ఛైర్మన్, లోకాయుక్త ఛైర్మన్ మొదలగు వారిని నియమిస్తారు.

**2. శాసనాధికారాలు :-**

1. గవర్నర్ రాష్ట్ర శాసన సభలను సమావేశపరుస్తాడు, వాయిదా వేస్తాడు.
2. శాసన సభలో ప్రసంగిస్తాడు, సందేశాలు పంపుతాడు.
3. శాసన మండలికి 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.
4. రాష్ట్ర శాసన సణలు ఆమోదించిన బిల్లులపై సంతకం చేస్తాడు.

**3. ఆర్థికాధికారాలు :-**

1. రాష్ట్ర శాసన సభలో ద్రవ్యబిల్లులు ప్రవేశపెట్టేందుకు అనుమతిస్తాడు.
2. శాసన సభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి సహాకరిస్తాడు.
3. రాష్ట్ర ఆగంతుక నిధిని గవర్నర్ నిర్వహిస్తాడు.

**4. నాయాధికారాలు :-**

1. జిల్లా న్యాయమూర్తులను, ఇతర అధికారులను నియమిస్తాడు.
2. రాష్ట్ర స్థాయిలో న్యాయస్థానాలు విధించిన శిక్షను తగ్గించడానికి, క్షమాబిక్ష పెట్టడానికి, రద్దు చేయడానికి గవర్నర్‌కు అధికారం కలదు.
3. రాష్ట్ర హైకోర్టు న్యాయముర్తుల నియామకంలో రాష్ట్రపతికి సలహాలిస్తాడు.

**5. ఇతర అధికారాలు :-**

1. ఇచ్చిన నివేదికను పరిశీలించి తన సలహాలు, సూచనలు జతచేసి శాసనసభ ముందుంచుటకు చర్యలు తీసుకుంటారు.

**6. విచక్షణాధికారాలు :-**

ముఖ్యమంత్రి, మంత్రిమండలి సలహాలతో పని లేకుండా గవర్నర్ స్వయంగా తీసుకునే నిర్ణయాలనే విచక్షణాధికారాలంటారు.

1. ఏ ఒక్క రాజకీయ పార్టీకి మెజార్టీ రాని సమయంలో ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
2. రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
3. శాసన సభను రద్దుపరచడం
4. రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.

**2. ముఖ్యమంత్రి అధికారాలు-విధులను వివరించండి.**

జ. ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తాడు. సాధారణ ఎన్నికల తరువాత మెజారిటీ పార్టీ నాయకుడిని గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

**ముఖ్యమంత్రి అధికారాలు - విధులు**

**1. మంత్రిమండలి ఏర్పాటు :-**

1. రాష్ట్ర మంత్రి మండలిని ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి బాధ్యత
2. ముఖ్యమంత్రి తమ పార్టీలో కొందరు సభ్యులను ఎంపిక చేసుకుని గవర్నర్ చేత మంత్రులుగా నియమితులయ్యేలా చూస్తాడు.
3. మంత్రులకు శాఖలను కేటాయిస్తాడు.

**2. మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహించడం :-**

1. రాష్ట్ర మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.
2. మంత్రిమండలి సమావేశాల అజెండాను నిర్ణయిస్తాడు.

**3. గవర్నర్ - మంత్రిమండలి మధ్య వారధి :-**

1. ముఖ్యమంత్రి గవర్నర్‌కు మంత్రిమండలికి మధ్య వారధిగా ఉంటాడు.
2. మంత్రిమండలి సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను గవర్నర్‌కు తెలియజేస్తాడు.
3. గవర్నర్‌కు ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తాడు.

**4. శాసనసభ నాయకుడు :-**

1. ముఖ్యమంత్రి శాసన సభకు నాయకుడు.
2. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే వివిధ పథకాలు, కార్యక్రమాలను శాసన సభలో తెలుపుతాడు.

**5. అధికార ప్రతినిధి :-**

1. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య విధానాలను, కార్యక్రమాలను ప్రకటిస్తాడు.
2. రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారిక ప్రతినిధిగా వ్యవహరిస్తాడు.

**6. అధికార పార్టీ నాయకుడు :-**

1. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తాడు.
2. పార్టీ సమావేశాలలో పాల్గొంటాయి.
3. ప్రభుత్వం అమలుచేసే కార్యక్రమాలను పార్టీ సభ్యులకు తెలుపుతాడు.

**7. రాష్ట్రనాయకుడు :-**

1. ముఖ్యమంత్రి రాష్ట్ర నాయకుడిగా బాధ్యత నిర్వహిస్తాడు.
2. వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తాడు.

**8. శాసన సభ రద్దుకు సలహా ఇస్తాడు :-**

రాష్ట్ర ప్రభుత్వం విఫలమై మంత్రిమండలి మెజారిటీ సభ్యుల విశ్వాసం పొందలేకపోతే శాసన సభను రద్దు చేసి తాజాగా ఎన్నికలు నిర్వహించవలసిందని గవర్నర్‌ను కోరవచ్చు.

**3. రాష్ట్ర శాసనమండలి నిర్మాణాన్ని వివరించండి.**

జ. శాసన మండలి రాష్ట్ర శాసన నిర్మాణ శాఖలో ఎగువ సభ ప్రస్తుతం కేవలం 6 రాష్ట్రాలలోనే శాసన మండలి ఉంది. అవి

1. తెలంగాణ 2. ఆంధ్రప్రదేశ్ 3. బీహార్ 4. కర్ణాటక 5. మహారాష్ట్ర 6. ఉత్తరప్రదేశ్

**నిర్మాణం :-** శాసన మండలికి ఎన్నికయ్యే సభ్యులు 5 రకాలుగా ఎన్నుకోబడతారు.

1. మొత్తం సభ్యులలో 1/3వ వంతు మంది సభ్యులను స్థానిక సంస్థలైన పురపాలక సంస్థలు, జిల్లా, మండల పరిషత్తు సభ్యులు ఎన్నుకొంటారు.
2. మొత్తం సభ్యులలో 1/3వ వంతు మంది సభ్యులను శాసనసభ సభ్యులు ఎన్నుకొంటారు.
3. మొత్తం సభ్యులలో 1/12వ వంతు మంది సభ్యులను విశ్వవిద్యాలయాలు పట్టభద్రులతో కూడిన ఎన్నికల గణం ఎన్నుకుంటుంది.
4. మొత్తం సభ్యులలో 1/12వ వంతు మంది సభ్యులను రాష్ట్రంలోని సెకండరీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో కూడిన ఎన్నికల గణం ఎన్నుకుంటుంది.
5. మిగిలిన సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తాడు.

శాసన మండలి సభ్యులందరిని నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం ఓటు బదిలీ సూత్రం ప్రకారం ఎన్నుకుంటారు.

**4. హైకోర్టు అధికారాలు, విధులను వివరించండి.**

జ. హైకోర్టు క్రింది అధికారాలు, విధులను కలిగివుంటుంది.

**1. ప్రాథమిక అధికార పరిధి**

i. రాష్ట్ర పరిపాలన, చట్టాలు, వివాహం, విడాకులు, వారసత్వం మరియు కోర్టు ధిక్కరణ కేసులపై హైకోర్టుకి అధికారం ఉంది.

ii. అధికరణ 226 ప్రకారం, పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సర్షియరారి, కో వారంటో, ఇంజంక్షన్ అధికారాలు కలవు.

iii. పార్లమెంటు మెంబర్స్ మరియు శాసన సభ్యులకు మధ్య వివాదాలు పరిష్కరిస్తుంది.

**2. అప్పీళ్ళ అధికార పరిధి**

i. **సివిల్ కేసులు (పౌర వివాదాలు):** జిల్లా కోర్టు లేదా కిందిస్థాయి కోర్టు తీర్పుపై అప్పీల్ చేయవచ్చును. మరియు రూ. 5000/-కి మించిన విలువగల కేసులను హైకోర్టు స్వీకరిస్తుంది.

ii. **క్రిమినల్ కేసులు :** సెషన్స్ కోర్టు ద్వారా 4 సంవత్సరాలు లేదా అంతకు పైబడిన కేసులపై అప్పీల్ చేయవచ్చును. సెషన్స్ కోర్టు యొక్క మరణ శిక్షను ఖరారు చేస్తుంది.

3. **కోర్ట్ ఆఫ్ రికార్డ్:** హైకోర్టు యొక్క నిర్ణయాలు, తీర్పులు భద్రపరచబడి న్యాయపరమైన ప్రామాణికాలుగా భావించబడతాయి.

4. **న్యాయసమీక్షాధికారం:** ఏ చట్టాన్ని అయినా లేదా ఆర్డినెన్స్‌ను పునపరిశీలించి రాజ్యాంగబద్ధమయినది అవునో కాదో నిర్ణయించే అధికారం.

5. **పరిపాలన అధికారాలు:**

   - అధికరణం 227 ప్రకారం తన క్రింది కోర్టులను పర్యవేక్షిస్తుంది.
   - అధికరణం 228 ప్రకారం ఒక కేసును ఒక కోర్టు నుండి మరొక కోర్టుకి లేదా తనకి బదిలీ చేసే అధికారం.
   - క్రింది కోర్టుల వ్యవహారాలలో అనుసరించాల్సిన నియమాలు మరియు వివిధ కేసులకు సంబంధించిన దస్త్రాలు క్రింది కోర్టులవి పరిశీలించవచ్చు.
   - క్రింది కోర్టులలో ఉద్యోగులను నియమించి వారి వేతనం మరియు సదుపాయాలను నిర్ణయించే అధికారం.

*****

అధ్యాయం **5**

# కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. నీతి ఆయోగ్**

జ. భారత ప్రణాళికా సంఘాన్ని పునర్‌నిర్మాణం చేసి దాని పేరును నీతి ఆయోగ్‌గా మార్చినారు. 1 జనవరి 2015 నుండి నీతిఆయోగ్ పనిచేయడం ప్రారంభించినది. ప్రధానమంత్రి దీనికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రులందరూ దీనిలో సభ్యులుగా పనిచేస్తారు.

భారతదేశ సామాజిక, ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధాన రూపకల్పన చేస్తుంది. దీనియొక్క ప్రధాన లక్ష్యం "అందరితో కలిసి అందరి అభివృద్ధి కోసం".

**2. కేంద్ర జాబితాపై నోట్ రాయండి.**

జ. కేంద్ర జాబితాలోని అంశాలపై శాసనాలను రూపొందించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. రాజ్యాంగం ప్రారంభంలో కేంద్ర జాబితాలో 97 అంశాలు ఉండేవి. ఇప్పుడు 98 అంశాలు ఉన్నాయి. రక్షణ, పౌరసత్వం, రైల్వేలు మొదలైనవి.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. కేంద్ర - రాష్ట్రాల మధ్య గల శాసన సంబంధాలను వివరించండి.**

జ. భారత సమాఖ్య వ్యవస్థ పని విధానంలో కేంద్ర - రాష్ట్ర సంబంధాలు ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంటాయి. కేంద్ర - రాష్ట్రాల మధ్య సమన్యాయాన్ని మరియు సహకారాన్ని పెంపొందించడానికి భారత రాజ్యాంగంలో కేంద్ర–రాష్ట్రాల మధ్య గల సంబంధాలను మూడు రకాలుగా పేర్కొన్నారు అవి. శాసన సంబంధాలు, పరిపాలన సంబంధాలు మరియు ఆర్థిక సంబంధాలు.

**శాసన సంబంధాలు**

1. కేంద్ర జాబితాలో పేర్కొన్న అంశాలపై పార్లమెంట్ శాసనాలను రూపొందిస్తుంది. ఉదా: పౌరత్వం, రైల్వేలు, టెలిఫోన్స్ బ్యాంకింగ్
2. రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర జాబితాలో పేర్కొన్న అంశాలపై శాసనాలు చేసే అధికారాన్ని కలిగి ఉంటాయి. ఉదా: పోలీస్, వ్యవసాయం స్థానిక స్వపరిపాలనా సంస్థలు
3. ఉమ్మడి జాబితాలో పేర్కొన్న అంశాలపై శాసనాలు చేసే అధికారం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది. ఉదా: వివాహం, విడాకులు, విద్య, అడవులు, కార్మిక వ్యవహారాలు

4. అవశిష్ట అంశాలపై శాసనాలు చేసే అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది
5. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంట్ చట్టాలను చేయవచ్చును.
6. రాష్ట్రపతి పాలన ఉన్న కాలంలో రాష్ట్ర జాబితాలోని అంశంపై కేంద్రం శాసనాలు చేస్తుంది.
7. రాజ్యసభ యొక్క ప్రత్యేక తీర్మానాన్ని అనుసరించి రాష్ట్ర జాబితాలోని అంశంపై కేంద్రం శాసనం చేయవచ్చును.
8. రెండు అంతకంటె ఎక్కువ రాష్ట్రాల కోరికను అనుసరించి రాష్ట్ర జాబితాలోని అంశంపై కేంద్రం శాసనం చేస్తుంది.

**2. కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న పరిపాలనా సంబంధాలను వివరించండి?**

జ. భారత రాజ్యాంగంలోని 11వ భాగంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య గల పరిపాలనా సంబంధాలను గూర్చి పేర్కొన్నారు. పరిపాలనకు సంబంధించి అనేక అంశాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై తమ నియంత్రణను కలిగియున్నది. ఈ క్రిందపేర్కొన్న కొన్ని అంశాలను పరిశీలించినపుడు కేంద్రం యొక్క ఆధిక్యతను స్పష్టంగా పరిశీలింపవచ్చును.

1. రాష్ట్ర గవర్నర్‌లను నియామకం చేసే అధికారం, బదిలీ చేసే అధికారం మరియు తొలగించే ఆధికారం రాష్ట్రపతి కలిగియున్నారు.
2. కమ్యూనికేషన్ల నిర్మాణంపై కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలను జారీ చేయవచ్చును.
3. అంత రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేసే అధికారం రాష్ట్రపతి కలిగియున్నారు.
4. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో కేంద్రం రాష్ట్రాలకు పరిపాలనా ఆదేశాలను జారీ చేయవచ్చును.
5. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించని రాష్ట్రాలయందు రాష్ట్రపతి పాలన విధించే అధికారం రాష్ట్రపతి కలిగియున్నారు.
6. రాష్ట్రాలలో గల జాతీయ ఆస్తుల సంరక్షణా బాధ్యత ఆయా రాష్ట్రాలపైనే ఉంటుంది.
7. అంతరాష్ట్ర నదీ జలాల వివాదాలను పార్లమెంట్ చట్టాల ద్వారానే పరిష్కరిస్తుంది.
8. 256 అధికరణ ప్రకారం కేంద్రం రాష్ట్రాలకు పరిపాలనా ఆదేశాలను జారీ చేస్తుంది.
9. అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేసేది మరియు నియామకం చేయునది కేంద్రం మాత్రమే.

**3. కేంద్ర - రాష్ట్రాల మధ్య గల ఆర్థిక సంబంధాలను గూర్చి తెలపండి?**

జ. కేంద్ర-రాష్ట్రాల మధ్య గల ఆర్థిక సంబంధాలను గూర్చి భారత రాజ్యాంగంలోని 12వ భాగంలో పేర్కొన్నారు. కేంద్రానికి మరియు రాష్ట్రాలకు వచ్చే ఆదాయ వనరులను గూర్చి రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారు. కొన్ని పన్నులను విధించి వసూలు చేసిన ఆదాయాన్ని కేంద్ర ఫైనాన్స్ కమిషన్ సూచనల మేరకు కేంద్ర-రాష్ట్రాల మధ్య పంపకం చేయబడతాయి.

1. కొన్ని పన్నులను కేంద్రమే విధించి వసూలు చేసి వినియోగించుకుంటుంది. ఉదా : కార్పోరేట్ పన్ను, ఎస్టేట్ డ్యూటీ
2. రాష్ట్రాలు పన్నులు విధించి వసూలు చేసుకొని వినియోగించుకొనే ఆదాయాలు ఉదా : భూమిశిస్తు, రవాణాపన్ను, విద్యుత్ వినియోగం
3. కొన్ని పన్నులను కేంద్రం విధిస్తుంది. కాని రాష్ట్రాలు వసూలు చేసి వినియోగించుకుంటాయి ఉదా : స్టాంపుడ్యూటీ, ప్రామిసరీనోట్స్, చెక్స్
4. కొన్ని పన్నులను కేంద్ర విధిస్తుంది, వసూలు వేస్తుంది కాని రాష్ట్రాలకు కేటాయిస్తుంది. ఉదా : రైల్వేలపై విధించే సర్‌చార్జీలు, విమానయానం, నౌకాయానంపై విధించే పన్నులు
5. కేంద్రమే విధించి వసూలు చేసినప్పటికి కేంద్ర-రాష్ట్రాల మధ్య పంపకం చేయబడే పన్నులు ఉదా : ఆదాయపన్ను
6. కేంద్రం రాష్ట్రాలకు కొన్ని సందర్భాలలో ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.
7. ఆర్థిక అత్యవసర పరిస్థితి కాలంలో కేంద్రం రాష్ట్రాలకిచ్చే ఆర్థిక సహాయక నిధులను నిలిపివేయవచ్చును.

అధ్యాయం **6**

# స్థానిక ప్రభుత్వాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. బల్వంత్‌రాయ్ మెహతా కమిటి**

జ. సామాజికాభివృద్ధి పథకం (CDP), జాతీయ విస్తరణ సేవా పథకం (NESS) ల పనితీరును పరీక్షించడానికి జనవరి 16, 1957న బల్వంతరాయ్ మెహత్ కమిటిని నియమించడమైంది. కమిటి నవంబర్ 24, 1957న తన నివేదికను సమర్పించింది.

**కమిటి సూచనల్లో ప్రధానమైనది :** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు. అవి గ్రామీణ స్థాయిలో గ్రామ పంచాయతీ బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్

**2. రాష్ట్ర ఎన్నికల సంఘం**

జ. పంచాయతీ వ్యవస్థలకు స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి 243 (K) అధికరణ ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పడింది. గవర్నర్‌చే నియమించబడే రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆధ్వర్యంలో ఇది పనిచేస్తుంది.

**3. రాష్ట్ర ఆర్థిక సంఘం**

జ. రాజ్యాంగంలోని 243 (I) అధికరణ రాష్ట్ర ఆర్థిక సంఘం గురించి తెలుపుతుంది. ప్రభుత్వం యొక్క ఆదాయ వనరులను రాష్ట్ర పంచాయతీల మధ్య పంపిణీ చేస్తుంది.

**4. గ్రామ పంచాయతీ**

జ. పంచాయతీరాజ్ సంస్థలలో గ్రామపంచాయతీ పునాది నిర్మాణం వంటిది. గ్రామ స్థాయిలో శాసన నిర్మాణ వ్యవస్థగా, చర్చా సంబంధ సంస్థగా ఉంటుంది.

**5. గ్రామ సభ**

జ. 243(ఎ) అధికరణం గ్రామసభను గురించి తెలుపుతుంది. ప్రతి గ్రామానికి ఒక గ్రామసభ ఉంటుంది. ఇందులో గ్రామంలో రిజిష్టరైన అందరు ఓటర్లు సభ్యులుగాఉంటారు.

**6. సర్పంచ్**

జ. గ్రామంలో సర్పంచ్ ప్రథమ పౌరుడు. గ్రామ పంచాయతీకీ రాజకీయాధిపతిగా ఉంటాడు. సర్పంచ్ గ్రామంలో రిజిష్టర్డ్ ఓటర్లచే ఎన్నికవుతాడు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ప్రధాన లక్షణాలను పేర్కొనండి.**

జ. **పరిచయం :** పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 వీటికి స్థిరత్వాన్ని కల్పించడమే కాకుండా బలోపేతం చేయటానికి తోడ్పడింది. దీని ద్వారా భారత రాజ్యాంగంలో 11వ షెడ్యూల్‌ను చేర్చడం జరిగింది. అదేవిధంగా దీన్ని రాజ్యాంగంలో IXవ భాగంలో 243వ అధికరణ నుంచి 243(0) అధికరణ (16అధికరణలో) వరకు పొందుపరచడమైంది.

**ఈ చట్టం ప్రధాన లక్షణాలు :**

1. **గ్రామసభ :** 243(ఎ) అధికరణ గ్రామసభను గురించి తెలుపుతుంది. ప్రతీ గ్రామానికి ఒక గ్రామసభ ఉ ంటుంది. ఇందులో గ్రామంలో రిజిష్టరైన అందరు ఓటర్లు సభ్యులుగా ఉంటారు.

2. **పంచాయతీ సంస్థల కూర్పు :** ఈ చట్టం దేశవ్యాప్తంగా ఏకరీతిగా మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పరచింది. అవి : 1. గ్రామస్థాయిలో – గ్రామపంచాయతీ 2. బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి 3. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్.

   ఒకవేళ ఏదైనా రాష్ట్ర జనాభా 20 లక్షల కంటే తక్కువగా ఉంటే మధ్య అంచె అయిన పంచాయతీ సమితి అవసరం లేదు.

3. **పంచాయతీరాజ్ వ్యవస్థల నిర్మాణం :** పంచాయతీరాజ్ సంస్థల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నికైన సభ్యులు ఉంటారు. గ్రామమంచాయతీలో వార్డు సభ్యులు, సర్పంచ్, మాధ్యమిక స్థాయిలో MPTC, జిల్లా పరిషత్‌లో ZPTC లు ప్రత్యక్షంగా ఎన్నిక అవుతారు. అదేవిధంగా ఈ మూడు అంచెలలో వరుసగా ఉప సర్పంచ్, ఛైర్మన్, డిప్యుటీ ఛైర్‌పర్సన్లు పరోక్షంగా ఎన్నికవుతారు.

4. **రిజర్వేషన్లు :** షెడ్యుల్డ్ కులాలు (SC) షెడ్యుల్డ్ తెగలకు (ST) వారివారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని ఈ చట్టం తెలుపుతుంది. అన్ని స్థాయిల్లో 1/3వ వంతు స్థానాలను మహిళలకు రిజర్వ్ చేయాలి. వెనుకబడిన తరగతుల (బిసి) ల రిజర్వేషన్లకు సంబంధించి ఆయా రాష్ట్రాలు ప్రత్యేకంగా చట్టం చేసుకుని అమలు చేసుకోవచ్చు.

5. **పంచాయతీల కాల పరిమితి :** అన్ని స్థాయిలో పంచాయతీ వ్యవస్థల కాల పరిమితి 5 సంవత్సరాలు. ఒకవేళ ఏదైన ప్రత్యేక సందర్భాల్లో ముందే రద్దయితే 6 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి.

   ఒకవేళ ఏదైన పదవీ ఖాళీ అయ్యే నాటికి మిగిలిన కాలపరిమితి 6 నెలల కంటే తక్కువగా ఉంటే ఆ సందర్భంలో ఎన్నికలు అవసరం లేదు.

6. అధికారులు, విధులు : రాజ్యాంగంలోని 243 (జి) అధికరణ పంచాయతీ రాజ్ వ్యవస్థల అధికార, విధులను గురించి తెలుపుతుంది. వీటికి 29 అంశాలపై అధికారాన్ని కల్పిస్తూ 11వ షెడ్యూల్‌లో పొందుపరిచారు. అవి వ్యవసాయం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, త్రాగునీరు, సాంఘిక సంక్షేమం మొదలగునవి.

**2. 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ప్రధాన లక్షణాలను వివరించండి.**

జ. **పరిచయం :** పట్టణ స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయడానికి 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా మున్సిపాలిటీలు అనే పేరుతో IX-A భాగంలో చేర్చారు. రాజ్యాంగంలోని 243(P) అధికరణ నుంచి 243(ZG) వరకు మొత్తం 18 అధికరణలలో వీటిని చేర్చుతూ అదనంగా 12వ షెడ్యూల్‌ను రాజ్యాంగానికి చేర్చారు. 12వ షెడ్యూల్ పట్టణ స్థానిక ప్రభుత్వాలకు 18 అంశాలపై అధికారాలను కల్పించారు.

**ప్రధాన లక్షణాలు**

**I. పట్టణ స్థానిక ప్రభుత్వాల కూర్పు :-** ఈ చట్టం మూడు రకాల పట్టణ స్థానిక ప్రభుత్వాలను ప్రతిపాదించింది అవి:

1. **నగర పంచాయతీ :** గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతానికి పరివర్తన చెందే దశలో ఏర్పడేదే నగర పంచాయతీ.
2. **మునిసిపాలిటి :** దీన్నే పురపాలక సంఘం అంటారు. చిన్న పట్టాణాలలో మునిసిపాలిటి ఏర్పడుతుంది.
3. **నగర పాలక సంస్థ :** పెద్దపెద్ద నగరాలలో ఏర్పడేదే నగర పాలక సంస్థ. వీటినే "మున్సిపల్ కార్పొరేషన్" అంటారు.

**II. పట్టణ స్థానిక ప్రభుత్వాల నిర్మాణం :** పట్టణ స్థానిక ప్రభుత్వాల ప్రతినిధులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నికవుతారు. నగర పంచాయతీలోని కౌన్సిలర్స్, మున్సిపాలిటీలలోని కౌన్సిలర్స్, నగరపాలక సంస్థలోని కార్పోరేటర్స్, ఆయా భౌగోళిక పరిధిలోని ఓటర్లచే ప్రత్యక్షంగా ఎన్నికవుతారు. అదేవిధంగా ఛైర్మన్, డిప్యుటీ ఛైర్మన్, మేయర్, డిప్యుటీ మేయర్‌లు ఆయా పట్టణ స్థానిక ప్రభుత్వాల సభ్యులచే ఎన్నికవుతారు.

**III. సీట్ల రిజర్వేషన్ :** ఈ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ కులాలు (SC) లకు, షెడ్యూల్డ్ తెగలకు (ST) వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్‌లు ఉంటాయి. 1/3వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేసి వెనకబడిన వర్గాలకు (BC) కూడా రిజర్వేషన్లు అమలు చేయవచ్చు.

**IV. కాలపరిమితి :** పట్టణ స్థానిక ప్రభుత్వాల కాలపరిమితి 5 సంవత్సరాలు. ఒకవేళ ముందే రద్దయితే 6 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. ఒకవేళ ఖాళీ అయిన ఏదైన పదవీ యొక్క కాలపరిమితి 6నెలల కంటే తక్కువగా ఉంటే ఎన్నికలు నిర్వహించనవసరం లేదు.

**V. అధికారాలు, విధులు :** రాజ్యాంగంలోని 243 (W) అధికరణ వీటి అధికారాలు, విధులను తెలుపుతుంది. వీటికి 18 అంశాలపై అధికారం కల్పిస్తూ XII వ షెడ్యూల్‌లో పొందుపరిచారు. అవి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, అగ్నిమాపక సేవలు, స్మశాన వాటికలు, రోడ్లు, బ్రిడ్జీలు మొదలగునవి.

**3. 2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంపై సంక్షిప్త సమాధానం రాయండి?**

జ. తెలంగాణ ప్రభుత్వం 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018పేరుతో నూతన చట్టాన్ని చేసింది. ఈ చట్టం రాష్ట్రంలో ఏప్రిల్ 18, 2018 నుంచి అమలులోకి వచ్చింది. నూతన రాష్ట్రం ఆశలు, ఆశయాలు తీర్చుతూ తెలంగాణలో స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ఈ చట్టం ప్రధాన లక్ష్యం. ఈ చట్టంలో 8 షెడ్యూల్స్, 9 భాగాలు మరియు 297 సెక్షన్లు ఉన్నాయి.

**తెలంగాణ నూతన పంచాయతీరాజ్ చట్టం ముఖ్య లక్షణాలు :**

1. **మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ :** ఈ చట్టం రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పరచింది. అవి గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ, మండల స్థాయిలో మండల ప్రజాపరిషత్, జిల్లా స్థాయిలో జిల్లా ప్రజాపరిషత్.
2. **అర్హతలు, అనర్హతలు :** దీని ప్రకారం వివిధ పదవులకు కావలసిన అర్హతలను అనర్హతలను స్పష్టంగా పేర్కొంది. అవి
   1. అతను/ఆమె 21 సంవత్సరాల వయస్సు పూర్తి అయి ఉండాలి.
   2. అతను/ఆమె పోటి చేసే స్థానిక ప్రభుత్వ భౌగోళిక పరిధిలో ఓటరై ఉండాలి.
   3. అతను/ఆమె మే 30, 1995 తరువాత మూడవ సంతానాన్ని పొందితే పోటికీ అనర్హులు.
3. ] È š Çw Ÿ T¢: ఈ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు (SC), షెడ్యుల్డ్ తెగలకు (ST) వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించబడతాయి. అదేవిధంగా 34% సీట్లు వెనకబడిన తరగతులకు (BC) లకు, ఆయా క్యాటగిరి స్థానాలలో 50% సీట్లు మహిళలకు రిజర్వ్ చేయడమైంది.
4. **పంచాయతీ కాలపరిమితి :** పంచాయతీరాజ్ వ్యవస్థల కాలపరిమితి 5 సంవత్సరాలు. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో రద్దయితే 6 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. ఒకవేళ ఏదైన పదవీ ఖాళీ అయ్యేనాటికి 6 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉంటే ఎన్నిక నిర్వహించనవసరం లేదు.
5. **అధికారాలు, విధులు :** XI వ షెడ్యూల్ లో పొందుపరిచిన 29 అంశాలపై వీటికి అధికారం కల్పించడమైంది. ఆవి వ్యవసాయం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, త్రాగునీరుం సాంఘిక సంక్షేమం మొదలైనవి.
6. **గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ :** గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇందులో ముగ్గురు సభ్యులు ఉంటారు. సర్పంచ్‌ను తొలగించటానికి ఉద్దేశించిన అప్పీళ్ళను విచారించి తగిన చర్యలు తీసుకోవడం దీని ప్రధాన విధి. దీనితో బాటు చట్టం నిర్దేశించిన ఇతర విధులను నిర్వహిస్తుంది.

*****

అధ్యాయం **7**

# భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (EVMs) అనగానేమి?**

జ. **ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (EVMs) :** ముద్రణ చేసిన బ్యాలట్ పేపర్ పద్ధతి స్థానంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషన్స్‌ను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టించి. వీటిని EVMs (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గా వ్యవహరిస్తారు. వీటిలో బ్యాలేట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ అనేవి ఉంటాయి.

**2. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?**

జ. భారతదేశంలో ఎన్నికల సంఘాన్ని జనవరి 25, 1950 తేదీన ఏర్పరచారు. ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్లు దినోత్సవం పాటిస్తారు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. భారత ఎన్నికల సంఘం నిర్మాణం, అధికారాలు, విధులపై ఒక వ్యాసం రాయండి.**

జ. **భారత ఎన్నికల సంఘం :-** భారతదేశంలో ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణలో అన్ని ఎన్నికలు నిర్వహిస్తారు. రాజ్యాంగంలోని 324 నిబంధన ఎన్నికల సంఘం నిర్మాణం, అధికారాలు విధుల గురించి తెలుపుతుంది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇద్దరు ఇతర ఎన్నికల కమీషనర్లు ఉన్నారు. వీరిలో ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల సంఘానికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

**ఎన్నికల సంఘం అధికారాలు, విధులు :-**

1. ఎన్నికల సంఘం దేశంలోని రాజకీయ పార్టీలకు గుర్తింపునిచ్చి, రాజకీయ పార్టీలను, జాతీయ, ప్రాంతీయ, ఉపప్రాంతీయ పార్టీలుగా వర్గీకరిస్తుంది.
2. ఎన్నికల నిర్వహణకై ఓటర్ల జాబితా రూపొందిస్తుంది.
3. సముచిత తేదీలలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది.
4. ఎన్నికలలో రాజకీయ పార్టీలు అనుసరించాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి రూపొందిస్తుంది.

5. దేశంలోని ఎన్నికల యంత్రాంగాన్ని పర్యవేక్షిస్తుంది.
6. ఎన్నికల సమయంలో హింస, రిగ్గింగు, వంటి అక్రమాలు జరిగినప్పుడు ఎన్నికలను రద్దు చేయడం, లేదా వాయిదా వేయడం చేస్తుంది.
7. పార్లమెంటు సభ్యుల, రాష్ట్ర శాసన సభ్యుల అనర్హతకు సంబంధించి రాష్ట్రపతికి, లేదా సంబంధిత, రాష్ట్ర గవర్నర్‌కు సలహా ఇస్తుంది.
8. ఎన్నికల సంఘం, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు, రాష్ట్ర శాసనమండలి మొదలైన వాటికి ఎన్నికలు నిర్వహిస్తుంది.
9. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తుంది.
10. ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల సిబ్బందిని నియమిస్తుంది.
11. ఎన్నికల వివాదాలు పరిష్కరించడానికి ఎన్నికల ట్రిబ్యునళ్ళను నియమిస్తుంది.

*****

అధ్యాయం **8**

# భారత రాజకీయాల్లో సమకాలీన అంశాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. అవినీతి రూపాలు**

జ. ప్రభుత్వ పదవిని ప్రైవేటు లాభార్జన కోసం వినియోగించడమే అవినీతి. అవినీతి రూపాలు బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, బలవంతపు వసూళ్ళు, ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేయడం, కులమత వివక్ష చూపడం వంటివి.

**2. ప్రజావేగులు**

జ. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని వెల్లడించి, బహిర్గతంచేసి, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలను అప్రమత్తులను చేసే కార్యకర్తలే ప్రజావేగులు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. భారతదేశంలోని వివిధ అవినీతి నిరోధక చట్టాలను పేర్కొనండి.**

జ. ప్రభుత్వ పదవిని ప్రైవేటు లాభార్జన కోసం వినియోగించడమే అవినీతి. ఈ అవినీతిని నిరోధించడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

1. 1988లో భారతదేశంలో అవినీతిని అరికట్టడానికి అవినీతి నివారక చట్టాన్ని రూపొందించింది.
2. ఈ చట్టాన్ని మరికొని సవరణలు చేసి 2018లో అవినీతి నివారణ చట్టాన్ని రూపొందించింది.
   దీని ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వహించే క్రమంలో చట్ట వ్యతిరేకంగా ప్రతిఫలాన్ని ఆశించడం, లంచాలు తీసుకోవడాన్ని నిషేధించబడింది.
   ఈ చట్టం లంచాలు ఇచ్చేవారిని, మధ్యవర్తులను కూడా దోషులుగా పరిగణిస్తుంది. ఉన్నతాధికారులపై అవినీతి కేసులు నమోదు చేయాలంటే రాష్ట్రంలో అయితే గవర్నర్, కేంద్రంలో అయితే రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి.
3. భారతీయ శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్)లోని అనేక నిబంధనలు అవినీతికి పాల్పడే ఉద్యోగులపై శిక్షలు విధించడానికి తోడ్పడతాయి.
4. మనీ లాండరింగ్ నివారణ చట్టం-2002, సమాచార హక్కు చట్టం-2005 కూడా అవినీతిని గుర్తించి కేసులను నమోదు చేయడానికి తోడ్పడతాయి.
5. అవినీతిని నిరోధించడానికి 1964లో కేంద్ర నిఘా వ్యవహారాల కమీషన్ (సివిసి)ని స్థాపించారు.
   అవినీతికి సంబంధించిన అంశాల్లో పౌరులు చేయవలసిన, చేయకూడని పనులను ఈ కమీషన్ మార్గదర్శకాల రూపంలో రూపొందించింది.

అధ్యాయం **9**

# తెలంగాణ రాష్ట్ర అవతరణ

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. హైదరాబాద్ రాష్ట్రం**

జ. భారత యూనియన్ జరిపిన పోలీస్ చర్య పర్యవసానంగా స్వపరిపాలన కలిగిన హైదరాబాద్ రాజ్యం సెప్టెంబర్ 17, 1948 లో హైదరాబాద్ రాష్ట్రంగా భారత యూనియన్‌లో విలీనమైంది. తద్యంతరం జనరల్ చౌదరి రాష్ట్ర పాలన పగ్గాలు చేపట్టారు. తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారాన్ని చేపట్టింది. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**2. ముల్కీ నిబంధనలు**

జ. ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య జరిగిన పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ముల్కీ నిబంధనలు మరియు తెలంగాణ (రీజనల్) ప్రాంతీయ సంఘం ఏర్పాటు అమలులోకి వచ్చింది. 1958లో ముల్కీ నిబంధనల ప్రకారం తెలంగాణలో 12 సంవత్సరాలు శాశ్వత నివాసం ఉంటేనే వారికి తెలంగాణా ప్రాంతపు విద్యాలయాల్లో క్రింది స్థాయి ఉద్యోగాల్లో ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయించారు.

**3. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్**

జ. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం 10 సంవత్సరాలకు మించకుండా హైదరాబాద్ నగరమే ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉంటుంది తర్వాత తెలంగాణకు మాత్రమే హైదరాబాద్ రాజధానిగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ మరొక క్రొత్త రాజధానిని కలిగి ఉంటుంది.

**4. సకల జనుల సమ్మె**

జ. సకల జనుల సమ్మె (ప్రజలందరి నిరసన) సమ్మె తెలంగాణ ఉద్యమంలో కీలక అంశం. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు ఉద్యమానికి చేయూత అందించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి విధులను బహిష్కరించారు. న్యాయవాదులు కోర్టులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.

**5. మిలియన్ మార్చ్**

జ. తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ (TJAC) ఈ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో 10 మార్చ్ 2011 న లక్షల మంది ప్రజలు పోలీసుల అణచివేతను ధైర్యంగా ఎదిరించి ట్యాంక్‌బండ్ ప్రాంతానికి చేరుకొని మిలియన్ మార్చ్‌లో పాల్గొన్నారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. పెద్ద మనుషుల ఒప్పందం అంటే ఏమిటో తెలపండి.**

జ. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగించడానికి కాంగ్రెస్ హైకమాండ్ 20 ఫిబ్రవరి 1956న సమావేశం ఏర్పాటు చేసింది.

ఆంధ్ర ప్రాంత ప్రతినిధులుగా బెజవాడ గోపాలరెడ్డి (నాటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి), నీలం సంజీవరెడ్డి, గౌతులచ్చన్న, ఎ.సత్యనారాయణరాజు తెలంగాణ ప్రాంతం నుండి బుర్గుల రామకృష్ణారావు (తెలంగాణ ముఖ్యమంత్రి), కె.వి. రంగారెడ్డి, ఎమ్. చెన్నారెడ్డి, జె.వి. నర్సింగరావులు పెద్ద మనుషుల ఒప్పందంలో పాల్గొన్నారు.

ఈ ఒప్పందం ప్రకారం తెలంగాణ ప్రాంతీయ సంఘం (TRC) ఏర్పడింది. ఒప్పందం ప్రకారం తెలంగాణాను అభివృద్ధి చేయడానికి అధికారం మరియు ఆర్థిక ప్రణాళిక రచన, స్థానిక పాలన, ప్రజారోగ్యం, ప్రాథమిక, మాధ్యమిక విద్య తెలంగాణ ప్రాంత విద్యాలయాల్లో అడ్మిషన్లు మొదలైన వాటిని రీజనల్ కౌన్సిల్ నిర్వహిస్తుంది.

తర్వాత ప్రాధాన్యత అంశం ముల్కి నిబంధనల ప్రకారం తెలంగాణలో 12 సంవత్సరాల శాశ్వత నివాసం ఉంటేనే వారికి తెలంగాణా ప్రాంతపు విద్యాలయాల్లో అడ్మిషన్లు మరియు క్రింది స్థాయి ఉద్యోగాల్లో ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయించారు.

ముఖ్యమంత్రి ఒక ప్రాంతానికి చెందిన వాడైతే ఉపముఖ్యమంత్రి మరొక ప్రాంతానికి చెందినవాడు కావాలి.

మంత్రి మండలిలో 60% సభ్యులు ఆంధ్ర ప్రాంతం వారు మరియు 40% సభ్యులు తెలంగాణ ప్రాంతానికి చెందినవారుగా ఉండాలి. ముఖ్యమైన మంత్రిత్వ శాఖల్లో 5లో 2 ఐన తెలంగాణకు ఇవ్వాలి. అవి హోమ్, ఆర్థిక, ప్రణాళిక, అభివృద్ధి, వాణిజ్యం, మరియు పరిశ్రమలు ఇవ్వాలని ఒప్పందం జరిగింది.

**2. జూన్ 2, 2014 కు గల ప్రాధాన్యతను వివరించండి.**

జ. **రాజ్యాంగ ప్రక్రియ - ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 :**

భారత రాజ్యాంగంలోని 3వ అధికరణ ప్రకారం క్రొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే సంపూర్ణ అధికారం పార్లమెంటుకు ఉంది.

భారత రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ను పరిశీలించి లాంఛనంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పంపారు.

వెలకట్టలేని ప్రయత్నాలు చేసిన శ్రీమతి సోనియాగాంధీ మరియు మద్దతు ఇచ్చిన బిజెపి మరియు ఇతర రాజకీయ పార్టీలను ఈ విషయంలో మరచిపోలేము.

విద్యార్థి జెఎసి, రాజకీయ జెఎసి, కులసంఘాల జెఎసి, ఉద్యోగుల జెఎసి ల సహకారంతో కె.చంద్రశేఖర్‌రావ్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో క్రియాశీలక పాత్ర పోషించారు.

దీనితో 2 జూన్ 2014న తెలంగాణ, భారత యూనియన్‌లో 29వ రాష్ట్రంగా అవతరించింది.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం రావడానికి గల కారణాలు ఏవి?**

జ. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ భారత సమాఖ్యలో విలీనం అవకుండా 1948 నుండి 1956 వరకు తెలంగాణా స్వతంత్ర ప్రతిపత్తి గల ప్రత్యేక ప్రాంతంగా వుండి పోయింది. విశాలాంధ్ర ఉద్యమం వల్ల ఆంధ్ర ప్రాంతం మరియు తెలంగాణ ప్రాంతం రెండు కలిసి పెద్ద మనుషుల ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా నవంబర్ 11, 1956న ఆవిర్భవించింది. నాటి నుండి ఏర్పడిన ప్రభుత్వాలు తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షలు సంతృప్తి పరచలేకపోయాయి. తద్వారా సమన్యాయం కోరుతూ ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌ని తెలంగాణ ప్రజలు మొదలుపెట్టారు.

**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు :**

1. విద్య మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు కావలసిన స్థానిక అర్హతను 15 సం.రాల నుండి 4 సం.లకు తగ్గించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న 50 వేల మంది ఆంధ్రులకు లబ్ధి చేకూరింది. మరియు తెలంగాణ వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గాయి.
2. సమైఖ్యాంధ్రలో వనరులు 40% కంటే ఎక్కువ ఉన్నాగానీ తెలంగాణ ప్రాంత అభివృద్ధి మరియు మానవ వికాసం బాగా వెనుకబడింది.
3. జై ఆంధ్ర ఉద్యమం తర్వాత 1973లో ముల్కీ నిబంధనలను, తెలంగాణ ప్రాంతీయ సంఘాన్ని రద్దు చేశారు.
4. తెలంగాణ ప్రాంతంలో అక్షరాస్యత అభివృద్ధి జరగలేదు. ఆంధ్ర రాష్ట్రంతో పోల్చుకున్నట్లయితే ప్రొఫెషనల్ ఇంజనీరింగ్, మెడికల్ మరియు విశ్వవిద్యాలయాలు చాలా తక్కువ సంఖ్యలో తెలంగాణ ప్రాంతంలో ఏర్పరచారు.
5. కృష్ణ, నాగార్జునసాగర్ మరియు శ్రీశైలం నదుల నీటి పంపిణీ అంతా ఆంధ్రాకి ఇచ్చి తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేశారు.
6. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పూర్తిగా తెలంగాణ ప్రాంతం కోసమే ప్రారంభించినప్పటికీ 50 సంవత్సరాలైనా నిర్మాణం పూర్తికాలేదు.
7. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ద్వారా తెలంగాణకు చెందవలసిన నీటిని ఇవ్వలేదు.
8. నిజాం సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వహణ మరియు పూడిక మేటతీయక ఆయకట్టు తగ్గిపోసాగింది.
9. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లోని పొలాలకు నీరు అందించవలసిన మంజీర నీళ్ళను తాగునీటి పేర హైదరాబాద్‌కు తరలించారు.
10. రాజోలి బండ డైవర్షన్ కెనాల్ ద్వారా తెలంగాణ ప్రాంతానికి చెందవలసిన నీటి వాటాను దౌర్జన్యంగా రాయలసీమకు మళ్ళించారు / తరలించారు.
11. ఉపముఖ్యమంత్రి పదవిని మరియు ఇతర శాఖలను తెలంగాణకు ఇవ్వడం అతిక్రమించారు.

**2. తెలంగాణ ఉద్యమంలో సంయుక్త కార్యాచరణ కమిటి (జెఎసి) ల పాత్ర వివరించండి.**

జ. **సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి)ల పాత్ర :**

రాజకీయ ప్రక్రియలో రాజకీయేతర ఏజెన్సీలు ఒక ప్రభావ వర్గంలాగా గణనీయమైన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వం తిసుకునే నిర్ణయాలను రాజకీయాల స్వభావాన్ని ఈ ఏజెన్సీలు ప్రభావితం చేసి కీలకంగా వ్యవహరిస్తాయి. వందలాది సంయుక్త కార్యాచరణ కమిటీలు (జెఎసిలు) ఏర్పడి తెలంగాణ ప్రజల ఆశయాలు–ఆకాంక్షల స్ఫూర్తిగా పనిచేసి పోరాడాయి.

జెఎసిలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌ను వివిధ మార్గాల్లో వ్యక్తీకరించే సామర్థ్యాన్ని కలిగి గొప్ప పాత్ర పోషించాయి.

సంయుక్య కార్యాచరణ కమిటీలలో తెలంగాణ ఉద్యమాన్ని విస్తృతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన కొన్నింటిలో విద్యార్థి జెఎసి, రాజకీయ జెఎసి, న్యాయవాదుల జెఎసి, కుల సంఘాల జెఎసి, ఉద్యోగుల జెఎసిలు ఉద్యమాన్ని వ్యాప్తి చేయడానికి స్వతంత్రంగా పోరాడినవి.

**1. విద్యార్థుల జె.ఎసి :**

తెలంగాణ ఉద్యమం ప్రారంభించి, తీవ్రతరం చేసి వివిధ కళాశాలల విద్యార్థులు విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రత్యేక / తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశారు.

వివిధ సిద్ధాంత భావజాలాలను నమ్మే విద్యార్థులు తమ మధ్య గల సైద్ధాంతిక విభేదాలను ఒక్కన పెట్టి తెలంగాణ ఉద్యమం నిర్వహించడానికి ఒక్కటై, పోరాడడానికి ఒక సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి) ఏర్పరచారు. వీటిలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల జెఎసి, కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థుల జెఎసిలు కీలక పాత్ర పోషించాయి.

చారిత్రాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఈ విద్యార్థి జెఎసి ఏర్పాటు చేసింది. తర్వాత తెలంగాణ వ్యాప్తంగా అనేక సంస్థలు–సంఘాలు ఈ రాజకీయ జెఎసితో సహా అనేక వందలాది జెఎసిలను ఏర్పాటు చెసుకోవడానికి విద్యార్థి జెఎసి స్ఫూర్తిగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విద్యార్థులు 1957 నుండి 1969 వరకు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దాదాపు 350 మంది ప్రాణాలు కోల్పోయి అమరవీరులయ్యారు.

తెలంగాణ రాష్ట్ర సమితి (TRS) అధినేత కె.చంద్రశేఖరరావు ఆమరణ నిరాహారదీక్షకు మద్ధతుగా విద్యార్థి జెఎసి 2009లో "ఛలో అసెంబ్లీ"కి పిలుపునిచ్చింది.

**2. పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటి (PJAC)**

రాజకీయ సంయుక్త కార్యాచరణ కమిటీని డిసెంబర్ 24,2009న ఏర్పరచారు. దీనిలో ప్రధాన రాజకీయ పార్టీలైన తెలంగాణ రాష్ట్ర సమితి (TRS), భారతీయ జనతాపార్టీ (BJP), భారత కమ్యూనిస్ట్ పార్టీ (CDP), భారత జాతీయ కాంగ్రెస్ (INC), తెలుగుదేశం పార్టీ (TDP), సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తదితర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు తదితరులు అంతర్భాగమై ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని నిర్వహించాయి.

రాజకీయ జెఏసికి నిరసన కార్యక్రమాలు, ఉద్యమాలలో సహాయనిరాకరణ, మిలియన్ మార్చ్, మానవహారం, సకలజనుల సమ్మె, సాగరహారం జైల్‌భరో, రైల్ రోకో వంటా-వార్పు మొదలైనవి.

**3. కులసంఘాల జెఏసి :-**

సమాజంలోని కొన్ని కులాలు సంఘాలుగా ఏర్పడి ఇవన్నీ సంయుక్త కార్యాచరణ కమిటీగా ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో ఒక వినూత్న ధోరణిగా పేర్కొనవచ్చు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొనడానికి సమాజంలో శతాబ్దాల తరబడి అణచివేతకు గురైన కుల సమూహాలు, వివిధ కుల వృత్తుల సమూహాలు, దళిత బహుజనులు, ఇతర వెనుకబడిన కులాలు, అల్పసంఖ్యాక వర్గాలు ఒకే వేదికపైకి వచ్చారు.

ప్రభుత్వ లోపభూయిష్టమైన సాంఘీక ఆర్థికవిధానాలతో తమ సాంప్రదాయ వృత్తులు పతనం కావడం వల్ల గత్యంతరం లేక కులసంఘాలుగా ఏర్పడి ఉద్యమంలో పాల్గొనేలా చేశాయి.

వివిధ కులాలకు చెందిన ప్రజాబాహుళ్యం తమ సాంస్కృతిక చిహ్నాలతో వీధుల్లోకి వచ్చి, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.

**4. ఉద్యోగుల జెఏసి :-**

ఉద్యోగులు, కార్మికులు, శ్రామికులు, ఉపాధ్యాయులు తదితర వర్గాలు ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటి (జెఏసి) గా పేరుపొందారు. లక్షలాది మంది గవర్నమెంట్ ఉద్యోగులు సహాయ నిరాకారణ 'పెన్‌డౌన్' (pen down) ఢిల్లి ఛలో, మధ్యాహ్న భోజన విరామ నిరసన ప్రదర్శనలు, సకల జనుల సమ్మె (strike by all sections of people) చేశారు.

తెలంగాణ ఇవ్వడానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పుకోకపోవటంచే వీరు వారి ఉద్యమాన్ని 17 ఫిబ్రవరి 2011 నుండి 4 మార్చ్ 2011 వరకు కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నుంచి స్ఫూర్తి పొంది, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు, సింగరేణి కాలరీసేకు చెందిన బొగ్గుగనుల కార్మికులు - ఉద్యోగులు, ఆరోగ్యశాఖ ఉద్యోగులు జెఏసి, ప్రభుత్వ పత్రికా ఉద్యోగుల జెఏసి, డ్రైవర్ల జెఏసి మరియు అల్ప సంఖ్యాక ఉద్యోగుల జెఏసి.

*****

అధ్యాయం **10**

# స్మార్ట్ గవర్నెన్స్

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. లోకాయుక్త గురించి వ్రాయండి.**

జ. మొదటి పరిపాలనా సంస్కరణ సిఫారసులను (ARC) అనుసరించి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు లోకాయుక్తను ఏర్పాటుకు చట్టాలను రూపొందించాయి. ప్రభుత్వంలో పనిచేసే అధికారులు, తమ అధికారాలను వినియోగించడంలో తలెత్తే సమస్యలు, వారిపై వచ్చే అవినీతి ఆరోపణలు విచారించడం కోసం లోకాయుక్తను ఏర్పాటు చేయడం జరిగింది. మనదేశంలో 1971లో మొదటిసారిగా మహారాష్ట్ర లోకాయుక్తను ఏర్పాటుచేసింది.

**2. జవాబుదారీతనం అంటే ఏమిటి?**

జ. ప్రభుత్వంలోని ఉద్యోగులు, అధికారులు, ప్రజాసేవకులు తమ నిర్ణయాలు, కార్యాచరణకు ప్రజలకు బాధ్యత వహించడాన్ని 'జవాబుదారీతనం'గా చెప్పవచ్చు.

**3. పారదర్శకత**

జ. పారదర్శకత అంటే ప్రభుత్వంలోని వివిధ రంగాల్లో జరిగే కార్యకలాపాలు, నిర్ణయాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని ప్రజలకు స్వేచ్ఛాయుతంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా అందుబాటులో ఉంచడంగా పేర్కొనవచ్చు. దీనిలో సమయానుకూలత, కచ్చితత్వం అంతర్భాగంగా ఉంటాయి.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. స్మార్ట్ గవర్నెన్స్ అంటే ఏమిటి?**

జ. స్మార్ట్ గవర్నెన్స్ అనే భావనలో 'SMART' అనే పదంలోని ప్రతి ఆంగ్ల అక్షరానికి ఒక్కొక్క నిర్దిష్టమైన అర్థం ఉ ంది. దీనిలో

S అనగా సరళతరమైన (Simple) పాలన ప్రక్రియలు

M అనగా నైతిక విలువలతో (Moral) కూడిన పాలన

A అనగా జవాబుదారీ (Accountable) పాలన

R అనగా ప్రజాసమస్యలపై స్పందన (Responsive)

T అనగా పాదర్శకత (Transparent) కలిగిన పాలినగా పేర్కొనవచ్చు.

స్మార్ట్ గవర్నెన్స్‌లో అంతర్గత అంశాలు

- పరిపాలన నిర్వర్తన సామర్థ్యాన్ని వృద్ధిచేయడం
- పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెంచడం
- ప్రభుత్వ విధానాన్ని విజయవంతంగా అమలుచేయడం
- గరిష్ఠ సామర్థ్యాన్ని సాధించడం
- ఎలక్ట్రానిక్ పాలన మొదలైనవి

**2. లోక్‌పాల్ అధికారాలు – విధులు పేర్కొనండి.**

జ. లోక్‌పాల్ అధికారాలు – విధులు

లోక్‌పాల్ వ్యవస్థ ఈక్రింది పేర్కొన్న పదవులలోని వారిపై వచ్చే అవినీతి ఆరోపణలను విచారణ చేస్తుంది.

ఎ) ప్రధానమంత్రి

బి) కేంద్రమంత్రులు

సి) పార్లమెంటులోని ఉభయసభల సభ్యులు

డి) గ్రూప్ 'ఎ' మరియు గ్రూప్ 'బి' ఉద్యోగులు

ఇ) కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే గ్రూప్ 'సి' మరియు 'డి' ఉద్యోగులు

ఎఫ్) ఇతర సంస్థలు, ట్రస్ట్‌లు, సొసైటీలు (10 లక్షలకు మించి విదేశీ విరాళాలు పొందే సంస్థలు)

*****

అధ్యాయం **11**

# భారతదేశం - ప్రపంచ దేశాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ఎన్ని దేశాలు సభ్యత్వం కలిగివున్నాయి?**

జ. ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రస్తుతం 193 దేశాలు సభ్య రాజ్యాలుగా ఉన్నాయి.

**2. ఐక్యరాజ్యసమితి ప్రధాన అంగాలు ఏవి?**

జ. ఐక్యరాజ్యసమితి ఆరు ప్రధాన అంగాల ద్వారా పనిచేస్తుంది. అవి

1. సాధారణ సభ, 2. భద్రతా మండలి, 3. ఆర్థిక-సాంఘిక మండలి, 4. ధర్మకర్తృత్వ మండలి, 5. అంతర్జాతీయ న్యాయస్థానం, 6. సచివాలయం,

అయితే వీటిలో 4వది అయిన ధర్మకర్తృత్వ మండలి ప్రస్తుతం పనిచేయడం లేదు.

**3. ఐక్యరాజ్యసమితి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎవరు?**

జ. ఐక్యరాజ్యసమితి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి 'అంటోనియో గూటరస్'.

**4. పంచశీల సూత్రాలను వివరించండి.**

జ. భారత విదేశాంగ విధానానికి పంచశీల అత్యంత ప్రధానమైంది అని చెప్పవచ్చు. భారతదేశం మే 29, 1954 తేదీన చైనా దేశంలో చేసుకున్న ఒప్పందమే 'పంచశీల'. ఇందులో 5 సూత్రాలుంటాయి. అవి.

1. రాజ్యాల సార్వభౌమాధికారాన్ని పరస్పరం గౌరవించుకోవడం.
2. రాజ్యాలు పరస్పర దురాక్రమణలకు పాల్పడకుండా ఉండడం.
3. ఇతర రాజ్యాల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోకపోవడం.
4. రాజ్యాల మధ్య పరస్పర సహకారం.
5. శాంతియుత సహజీవనం.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. భారత విదేశాంగ విధానానికి ఉన్న ఏవేని రెండు లక్షణాలను తెలపండి.**

జ. భారత విదేశాంగ విధానం ఈక్రింది మౌలిక లక్షణాలను కలిగివుంటుంది.

1. వలసవాదం, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకత
2. జాతి విచక్షణకు వ్యతిరేకత
3. అంతర్జాతీయ శాంతి
4. పంచశీల
5. అలీన విధానం
6. ఆశియా దేశాలతో ప్రత్యేక సంబంధాలు
7. ఐక్యరాజ్యసమితి పట్ల విశ్వాసం
8. కామన్‌వెల్త్ దేశాలతో సంబంధాలు
9. నిరాయుధీకరణ
10. తూర్పు దేశాల విధానంపై ప్రత్యేక దృష్టి

**1. వలసవాదం, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకత**

భారత విదేశాంగ విధానం ప్రధానంగా వలసవాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తుంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లోని వివిధ దేశాల్లో వలసవాద పాలనలో ఉన్న ప్రజల పట్ల భారతదేశం సానుభూతి ప్రకటించింది. వలసవాద పాలనలోని ప్రజలపై నిరంకుశ, పాశవిక విధానాన్ని భారతదేశం తీవ్రంగా ఖండిస్తుంది.

**2. జాతి విచక్షణకు వ్యతిరేకత**

సుదీర్ఘకాలంగా భారతదేశం వర్ణ, జాతి, సంస్కృతి తదితర అంశాల ఆధారంగా జరిగే అన్ని రకాల విచక్షణలను వ్యతిరేకిస్తుంది. జాతి విచక్షణ సమస్యను అంతర్జాతీయ స్థాయిలో సముచితంగా వివిధ వేదికల్లో, చర్చనీయాంశంగా చేసింది. దక్షిణాఫ్రికా, కాంగో, రోడిషియాలలో అనుసరిస్తున్న జాతి విచరణ విధానాన్ని తీవ్రంగా విమర్శించింది.

**2. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ అధికారాలను, విధులను వివరించండి.**

జ. సాధారణ సభ ఈక్రింది విధులను నిర్వహిస్తుంది. అవి

1. అంతర్జాతీయ శాంతిభద్రతలు, రక్షణ విషయాలను చర్చించి, సిఫారసు చేయడం.
2. అంతర్జాతీయ సాంఘిక-ఆర్థిక సహకారానికి సంబంధించిన విషయాలలో మార్గనిర్దేశనం చేస్తూ పర్యవేక్షించడం.
3. స్వయంపాలన చేసుకోలేని ప్రాంతాల పరిపాలనపై సమాచారం, నివేదికలను సేకరించడం.
4. ఐక్యరాజ్యసమితి నిధులపై నియంత్రణ అధికారాన్ని కలిగి, వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తుంది.
5. భద్రతామండలికి 10మంది తాత్కాలిక సభ్యులను, అంతర్జాతీయ న్యాయస్థానానికి 15మంది న్యాయమూర్తులను, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకుంటుంది.
6. అంతర్జాతీయ ఒప్పందాలను ఆమోదిస్తుంది.

**3. భద్రతా మండలి నిర్మాణాన్ని తెలిపి, దీనికి గల ఏవైనా రెండు అధికారాలను తెలపండి.**

జ. **భద్రతామండలి:** ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యనిర్వాహక విభాగంగా భద్రతామండలిని పేర్కొనవచ్చు. దీనిలో 15మంది సభ్యులు ఉంటారు. వీటిలో 5 రాజ్యాలను శాశ్వతదేశాలని, మిగిలిన తాత్కాలిక దేశాలను సాధారణ సభ రెండు సంవత్సరాల పదవీకాలానికి ఎన్నుకుంటుంది.

**అధికారాలు-విధులు**

1. భద్రతామండలి అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది.
2. అంతర్జాతీయ శాంతి, భద్రతల నిర్వహణకు కార్యాచరణను అమలుచేసి, శాంతికి విఘాతం కలిగించేవాటిపై నివారణ చర్యలు చేపడుతుంది.
3. ఐక్యరాజ్యసమితిలోనికి కొత్త సభ్యులను చేర్చుకోవడానికి లేదా సభ్యరాజ్యాలను తొలగించడానికి సాధారణ సభకు సిఫార్సు చేస్తుంది.

**4. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి అధికారాలు-విధులను సంక్షిప్తంగా రాయండి.**

జ. **ప్రధాన కార్యదర్శి విధులు**

1. అంతర్జాతీయ శాంతిభద్రతలను విఘాతం కల్పించే అన్ని విషయాలను ప్రధాన కార్యదర్శి సాధారణ సభ - భద్రతా మండలి ముందు నివేదిస్తాడు.
2. ఐక్యరాజ్యసమితి వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తాడు.
3. భద్రతామండలి వినతిపై సాధారణ సభ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తాడు.
4. అంతర్జాతీయ ఒప్పందాలు, ఒడంబడికలకు రిజిస్టర్ చేసే అధికారిగా వ్యవహరిస్తాడు.
5. ఐక్యరాజ్యసమితి ఏర్పాటుచేసిన శాంతి పరిరక్షక దళాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తాడు.

*****